ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి



RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



NO SMOKING ALCOHOL
SAY NO TO DRUGS




Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 59 మంగళవారం 10 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 59 Tuesday 10 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


## బీఆర్ఎస్ నేతలు గెలిస్తే

# అభివృద్ధి చేస్తారా?

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం
- భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని సూచన
- మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతుందని వెల్లడి
- తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా అని సీఎం నిలదీశారు
- పార్టీ ముఖ్య నేతలతో జూమ్‌లో సమావేశమైన సీఎం రేవంత్
- పార్టీకి ప్రతికూలంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 09 :** భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు



- అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్
- కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక
- రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య

**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 09 :** అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' - మిగతా 2 లో



2 లో

## బీజేపీకి లైఫ్ లైన్ అసదుద్దీన్ ఒవైసీయే

- ఆయనే వారికి దేవుడు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మజ్లిస్ పార్టీని చూపించి ఇంకా ఎంతకాలం ఓట్లు అడుగుతారని ప్రశ్న
- తెల్లారితే బీజేపీ అసదుద్దీన్‌ను తలుచుకుంటుందని వ్యాఖ్య
- రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందన్న ముఖ్యమంత్రి



2 లో

## రూఫ్ టాప్ లే హెలీప్యాడ్‌లు

- ఎయిర్ ట్యాక్సీల నిర్వహణ సులభంగా మార్చే యోచన
- టేకాఫ్-ల్యాండింగ్ కు రూఫ్ టాప్ లను ఉపయోగించవచ్చు..
- భారత పరిశ్రమల సమాఖ్య నివేదిక
- ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టవచ్చని వివరణ



2 లో

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి విపక్షాల ప్లాన్

- ముదురుతున్న లోక్‌సభ వివాదం
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన విపక్షాలు
- ప్రధానిపై దాడి జరగొచ్చన్న స్పీకర్ వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌తో మరింత పెరిగిన రాజకీయ వేడి

## మార్చి 31 కల్లా

# నక్సలిజాన్ని అంతం చేస్తాం

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- మావోయిస్టులకు అమిత్ షా డెడ్‌లైన్
- బస్తర్ ముఖచిత్రం మారుస్తామని హామీ
- ఆదివాసీ బిడ్డల చేతిలో ఆయుధాలు చూడలేకపోతున్నామని వ్యాఖ్య
- అమిత్ షా మావోయిస్టులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ
- మా పోరాటం మా గిరిజన సోదరసోదరీమణుల రక్షణ కోసమే
- ఎవరైనా చేతిలో ఆయుధం పట్టుకుంటే, వారికి ఆయుధంతోనే సమాధానం చెబుతాం



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 09 :** "మావోయిజం ఏ సమాజానికి ఎప్పుడూ మేలు చేయలేదు. అది అడుగుపెట్టిన ప్రతిచోటా వినాశనం తప్ప అభివృద్ధిని కాంక్షించలేదు. కొలంబియా, పెరూ, కంబోడియా వంటి దేశాల చరిత్రే ఇందుకు నిదర్శనం. అందుకే చెబుతున్నా, మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని సమూలంగా తుడిచిపెడతాం." అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగదల్‌పూర్‌లో సోమవారం జరిగిన 'బస్తర్ పాండుమ్-2026' ముగింపు ఉత్సవాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, నక్సల్స్ అంతానికి డెడ్‌లైన్ విధించారు. - మిగతా 2 లో

## అంబటి రాంబాబుకు

# రెండో షాక్

- మరో కేసులో రిమాండ్ విధించిన కోర్టు
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆందోళన
- ఆ సందర్భంగా పోలీసు విధులకు ఆటంకం కలిగించిన అంబటి
- 14 రోజుల రిమాండ్ విధించిన స్పెషల్ జ్యూడీషియల్ కోర్టు



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 09 :** ఇప్పటికే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును దుర్భాషలాడిన కేసులో రిమాండ్ లో ఉన్న వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు మరో కేసులో షాక్ తగిలింది. మెడికల్ కాలేజీని పీపీపీ విధానంలో నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళన కార్యక్రమం సందర్భంగా... బ్యారికేడ్లను తోసివేసి, పోలీసు విధులకు ఆటంకం కలిగించారనే కేసులో ఆయనకు స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. - మిగతా 2 లో

## విద్యార్థుల ఆరోగ్యంపై

# నిర్లక్ష్యం వద్దు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్షేత్రస్థాయిలో పర్యటించండి
- వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు
- అధికారులదే బాధ్యత అని హెచ్చరిక
- క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలని మంత్రులకు సూచన
- గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని వెల్లడి త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 09 :** వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్ధవంతంగా అమలైతేనే ఆశించిన - మిగతా 2 లో

## సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు

- ప్రభుత్వ ప్రగతి నివేదిక
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- 204 అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణతో పేదల ఆకలి తీరుస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని ప్రకటన
- మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ హయాంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైందని విమర్శ
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 09 :** సంక్షేమ పథకాల అమలు నుంచి భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు తమ ప్రభుత్వ పాలన దార్శనికతను, భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. పేదల ఆకలి తీర్చడమే - మిగతా 2 లో

# సంపాదకీయం

## నిర్మలమ్మకు కనిపించని ప్రజా జీవిత వాస్తవాలు






ఈ నెల 1న లోక్‌సభలో 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత ఆ వార్షిక పద్దుపై ప్రభుత్వ ప్రతినిధులు, సంపాదకీయ రచయితలు, ఆర్థిక వ్యవహారాలపై వ్యాఖ్యాతలు, పాత్రికేయులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ 'జాగరూకత' అనే పదాన్ని, 'ఉన్న స్థితిని చెదరగొట్టి తలకిందులు చేయవద్దు' (డోంట్ రాక్ ది బోట్) అనే పదబంధాన్ని ఉపయోగించారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆర్థిక సర్వే 202526 గుర్తించింది; అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన సుంకాల సమరం భారత్ సరుకులపై విధించిన 50శాతం సుంకాలను 18శాతానికి తగ్గించనున్నట్టు ప్రకటించినప్పటికీ ఆ 'తగ్గింపు'నకు షరతులు ఉన్నట్టుగా కనిపిస్తోంది. భారత్‌కు అమెరికన్ ఎగుమతులపై నయాపైసా సుంకం విధించకపోవడం, సుంకాలేతర అవరోధాలను పూర్తిగా తొలగించడం, 50,000 కోట్ల డాలర్ల విలువైన అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేయడం మొదలైనవి. ఇంకా ఇతర షరతులు ఉండవచ్చు. అయితే ఈ షరతులను పాటించడం భారత్‌కు సాధ్యం కాకపోవచ్చు. దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావలసిన స్థాయిలో రావడం లేదు. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపుదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. నగదు సమృద్ధిగా ఉన్న భారతీయ వ్యాపారవేత్తలు మదుపు చేసేందుకు సంకోచిస్తున్నారు. పర్యవసానంగా 'స్థూల స్థిర మూలధన సంచయం' భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 30శాతంగా మాత్రమే ఉండిపోయింది. నామమాత్ర జీడీపీ వృద్ధిరేటు అసంతృప్తికరంగా ఉన్నది. జాతీయ గణాంకాల సంస్థ (ఎన్ఎస్ఓ) అనుసరించిన గణన పద్ధతులు, జాతీయ ఖాతాలపై అంతర్జాతీయ సంస్థల సందేహాలతో యథార్థ జీడీపీ వృద్ధిరేట్లపై అనుమానపు నీడలు కమ్ముకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ నిజ స్థితిగతులను అంచనా వేసేందుకు నామమాత్ర జీడీపీ ఒక మంచి సూచకం. ఇది 202324, 202425, 202526 ఆర్థిక సంవత్సరాలలో వరుసగా 12శాతం, 9.8శాతం, 8శాతం మేరకు పెరిగింది. ఏమైనా వృద్ధి వేగాన్ని కోల్పోతోంది సుమా! నిరుద్యోగిత పెరిగిపోయింది. జూన్ 2025లో యువజనుల నిరుద్యోగిత రేటు 15శాతంగా ఉన్నది. దేశ శ్రామిక జనవాళిలో 21.7శాతం మంది మాత్రమే క్రమబద్ధమైన వేతన ఉద్యోగాలలో ఉన్నారు. లక్షలాది యువతీ యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు. ఈ నిరుద్యోగులు స్వయం ఉపాధి వైపునకు మళ్లుతున్నట్టు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తయారీ రంగంలో అగ్రగామి కాకుండా ఏ దేశమూ మధ్య ఆదాయ దేశంగా రూపొందదు. భారతదేశ జీడీపీలో తయారీరంగం వాటా గత పది సంవత్సరాలుగా 15 లేదా 16 శాతంగా మాత్రమే ఉంటోంది. పీఎల్ఐ, ఇతర పథకాలు ఉద్యోగాలను సృష్టించడంలో విఫలమయ్యాయి; ద్రవ్య సమీకరణ బాధాకరంగా మందగించింది. ద్రవ్యలోటు 202526లో 4.4 శాతం నుంచి 202627లో 4.3శాతానికి తగ్గనున్నది. రెవెన్యూ లోటు 1.5శాతంగా ఉండిపోనున్నది. ఎఫ్ఆర్‌బీఎమ్ లక్ష్యాలను చేరుకునేందుకు 12 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పట్టవచ్చు. అందుకు మనం భారీ మూల్యమే చెల్లించనున్నాము. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగాన్ని ఆర్థికరంగ నిపుణులు తీవ్రంగా విమర్శించారు. భారత్ ప్రపంచ నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పుకుంటూ ప్రభుత్వం తనను తాను అభినందించుకోవడాన్ని డాక్టర్ సూర్జిత్ భల్లా ఎగతాళి చేశారు. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడాన్ని డాక్టర్ అశోక్ గులాటి గర్హించారు. ఆర్థికమంత్రి తన ప్రసంగంలో అనేక పథకాలు, కార్యక్రమాలు, మిషన్‌లు, సంస్థలు, చొరవలు, ఫండ్స్, కమిటీలను ప్రస్తావించారు. నా లెక్కలో అవి కనీసం 24గా ఉన్నాయి. ఆమె ప్రకటించిన ఈ పథకాలు, కార్యక్రమాలు మొదలైన వాటిలో వేటికీ నిధులు కేటాయించకపోవడం దేశ ప్రజల దృష్టికి తప్పక వస్తుంది సుమా! ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మేధా సోమరితనంతో చేసిన ఒక విన్యాసమే ఆమె సమర్పించిన 9వ కేంద్ర బడ్జెట్.

# అంబటి రాంబాబుకు రెండో షాక్

**మొదటిపేజీ తరువాయి** – ఈ నెల 22వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై గుంటూరు మొబైల్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ విచారణ అనంతరం ఆయనను తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు.

# రూఫ్ టాప్ లే హెలీప్యాడ్‌లు

**మొదటిపేజీ తరువాయి** – నగరాల్లో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యకు ఎయిర్ ట్యాక్సీలతో చెక్ పెట్టాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా చిన్న, తేలిక పాటి హెలికాప్టర్లను ఎయిర్ ట్యాక్సీలుగా ఉపయోగించే అవకాశం ఉంది. అయితే, వీటికి టేకాఫ్, ల్యాండింగ్ సమస్యగా మారనుంది. దీనికి చెక్ పెట్టేందుకు భవనాల పైకప్పులను (రూఫ్ టాప్స్) ఉపయోగించవచ్చని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలిపింది. నగరాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించి, రవాణా సమయాన్ని తగ్గించేందుకు ఎయిర్ ట్యాక్సీలు తోడ్పడతాయని పేర్కొంది. ఈమేరకు 'నావిగేటింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ ఇన్ ఇండియా' పేరుతో ఓ నివేదిక విడుదల చేసింది. ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్, కొత్తగా రాబోతున్న జెవార్ గేట్‌వేను కలిపే 65–75 కిలోమీటర్ల కారిడార్‌ను నమూనాగా తీసుకుని మన దేశంలో ఏఏఎం సాధ్యాసాధ్యాలను ఈ నివేదిక అంచనా వేసింది. అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ వ్యవస్థలో ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్ ఆఫ్ అండ్ ల్యాండింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, ఎయిర్ ట్యాక్సీలు అభివృద్ధి చెందుతున్నాయి. వీటి టేకాఫ్, ల్యాండింగ్ లకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భవనాల పైకప్పులను ఉపయోగించుకోవడం ద్వారా మౌలిక సదుపాయాల కొరతను నివారించవచ్చని పేర్కొంది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో ఎయిర్ ట్యాక్సీల రాకపోకలకు నివాస భవనాలతో పాటు ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఐటీ టవర్లను ఉపయోగించుకోవచ్చని సీఐఐ తన నివేదికలో వెల్లడించింది. అయితే, ఇప్పుడు ఉన్న నిబంధనల ప్రకారం రూఫ్ టాప్ ల నుంచి సాధారణ వాణిజ్య వర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ లకు అనుమతి లేదని గుర్తుచేసింది. ముందుగా ఈ నిబంధనలను సవరించాల్సి ఉంటుందని అభిప్రాయపడింది.

# రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు



**మొదటిపేజీ తరువాయి** – అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్య మంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

**మొదటిపేజీ తరువాయి** – ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి**

ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

**నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు**

రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు

**మొదటిపేజీ తరువాయి** – లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని, గత ప్రభుత్వం వీటిని రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని విమర్శించారు. గత పాలనలో జరిగిన భూ అక్రమాలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఒక ప్రైవేటు భూమిని అక్రమంగా 22ఏ నిబంధన కింద చేర్చారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ స్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేయడం దారుణం. ఇది కేవలం తాడేపల్లికే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటివి జరిగాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగానే భూవివాదాలు లేని పకడ్బందీ సర్వే ప్రక్రియను చేపట్టామని, క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.

**2027 నాటికి పోలవరం పూర్తి.. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరిస్తూ, పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత పాలకులు ధ్వంసం చేయడం వల్ల, ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శ్మశానం, ఎడారి అని విమర్శించిన అమరావతిని వచ్చే మూడేళ్లలో దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా (మోస్ట్ లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అధికారులంతా టీమ్ స్పిరిట్‌తో పనిచేసి, ప్రభుత్వ పాలన ప్రజలకు వేగంగా అందేలా చూడాలని (స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్) పిలుపునిచ్చారు. రైతుల కోసం మార్కెట్ జోక్యం, ధాన్యం కొనుగోళ్లకు తక్షణ చెల్లింపులు, రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. 2026-27 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి విపక్షాల ప్లాన్

**మొదటిపేజీ తరువాయి** – కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్రమవుతున్న విభేదాల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్ధాంతరంగా వాయిదా వేశారు. 'ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది' అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. అంతకుముందు కొందరు మహిళా ఎంపీలు ప్లకార్డులతో ప్రధాని సీటు వద్దకు (ఆ సమయంలో ప్రధాని అక్కడ లేరు) వెళ్లారు. స్పీకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ "పూర్తి అబద్ధాలు" అని కొట్టిపారేశారు. "ప్రధాని ఇప్పుడు స్పీకర్ చాటున దాక్కుంటున్నారు... ఆయనకు ధైర్యం లేదు" అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు హైలైట్ చేయనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి. 2020లో భారత్–చైనా సరిహద్దు వివాదంపై ఉన్న ఆ పుస్తక భాగాలను రికార్డుల్లో చేర్చాలని రాహుల్ పట్టుబట్టారు. తాను ఆ సమాచారానికి బాధ్యత వహిస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చినా స్పీకర్ అంగీకరించలేదు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో నిరసన తెలిపిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. "రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీనిపై నిరసన తెలిపితే మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఇది అంత పెద్ద నేర మా?" అని సస్పెండైన ఎంపీ అమరీందర్ రాజా వారింగ్ ప్రశ్నిం చారు. ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

# మార్చి 31 కల్లా నక్సలిజాన్ని అంతం చేస్తాం

**మొదటిపేజీ తరువాయి** – **తుపాకీకి తుపాకీతోనే బదులు :** అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "మేము ఎవరితోనూ యుద్ధం చేయాలనుకోవడం లేదు. మా పోరాటం మా గిరిజన సోదరసోదరీమణుల రక్షణ కోసమే. కానీ ఎవరైనా చేతిలో ఆయుధం పట్టుకుంటే, వారికి ఆయుధంతోనే సమాధానం చెబుతాం. ఐఈడీలు అమర్చి అమాయక పిల్లల ప్రాణాలు తీస్తున్నారు. పాఠశాలలను, ఆసుపత్రులను తగులబెడుతున్నారు. ఇంతటి క్రూరత్వం ఎక్కడి నుంచి వచ్చింది? సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తుంది" అని ఆయన తేల్చిచెప్పారు.

**ఆడబిడ్డల చేతుల్లో తుపాకులా? :** నక్సల్స్ దళాల్లో ఉన్న గిరిజన యువతుల గురించి అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. "మావోయిస్టుల్లో ఇంకా మిగిలి ఉన్నవారిలో చిన్న వయసు గిరిజన బాలికలు కూడా ఉన్నారు. వారి చేతుల్లో తుపాకులు చూడటం బాధాకరం. వారి ముందు ఇంకా ఎంతో జీవితం ఉంది. వారంతా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి. లొంగిపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. వారికి ఎలాంటి హానీ జరగదు" అని భరోసా ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'పునరావాస విధానం' దేశంలోనే అత్యుత్తమమైనదని ఆయన కితాబిచ్చారు.

**అభివృద్ధి పథంలో బస్తర్ :** మావోయిస్టుల వల్ల దశాబ్దాలుగా నష్టపోయిన బస్తర్ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని షా పేర్కొన్నారు. "మావోయిస్టులు దశాబ్దాల పాటు స్కూళ్లను మూసివేసి, ఒక తరాన్ని చదువుకు దూరం చేశారు. కానీ ఇప్పుడు బస్తర్ మారుతోంది. మూసివేసిన బడులు తెరుచుకుంటున్నాయి. రోడ్లు వేస్తున్నాం. మొబైల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నాం. పోస్టాఫీసులు, బ్యాంకులు ప్రతి 5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి బస్తర్ ప్రాంతంలోని 7 జిల్లాల్లోని ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా బస్తర్‌ను మారుస్తామన్నారు.

**వరాల జల్లు :** గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను షా వివరించారు. "గిరిజనుల నుంచి క్వింటాల్ వరిని రూ.3,100కు కొనుగోలు చేస్తాం. ప్రతి ఇంటికీ వంట గ్యాస్ సిలిండర్, కుళాయి నీటి కనెక్షన్ ఇస్తాం. ఇంద్రావతి నదిపై కొత్త సాగునీటి ప్రాజెక్టుల ద్వారా దంతెవాడ, బీజాపూర్, సుక్మా జిల్లాల్లో 2.75 లక్షల హెక్టార్లకు నీరు అందిస్తాం. బస్తర్‌లో 118 ఎకరాల్లో కొత్త పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తాం. అడ్వెంచర్ టూరిజం, హోమ్‌స్టేలు, గ్లాస్ బ్రిడ్జిల ద్వారా పర్యాటకాన్ని పెంచుతాం" అని చెప్పారు.


**రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం :** బస్తర్ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడమే ప్రధాని మోదీ లక్ష్యమని షా అన్నారు. తుపాకులు, పేలుడు పదార్థాలు బస్తర్ గుర్తింపు కాదని, ఇక్కడి సంస్కృతే అసలైన గుర్తింపు అని ఉద్ఘాటించారు. 'బస్తర్ పాండుమ్' ఉత్సవాల్లోని 12 విభాగాల్లో గెలుపొందిన టాప్–3 విజేతలను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానిస్తామని, అక్కడ వారు తమ కళలను ప్రదర్శించి విందులో పాల్గొంటారని ప్రకటించారు. పోలీసుల త్యాగాలను స్మరిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# బీఆర్ఎస్ నేతలు గెలిస్తే అభివృద్ధి చేస్తారా?

**మొదటిపేజీ తరువాయి** – మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు.

**బండి సంజయ్ మాటమార్చారు :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు. "2014-19 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ లేదు. 2014-19 వరకు రాజ్యసభలో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తెచ్చిన చట్టాలను బీఆర్ఎస్ ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు అవినీతి జరిగిందని బీజేపీ నేతలు చెప్పారు. మీకు చేతగాకపోతే మాకు అప్పగించండి 48 గంటల్లో అరెస్టు చేస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి ఆర్నెళ్లు అవుతుంది. కాళేశ్వరం అవినీతి కేసులో ఇప్పటివరకు ఒక్కరినీ విచారణకు పిలవలేదు. ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ.6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగు తున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు. మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ఏదైనా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు. ఉదయం పార్టీ ముఖ్య నేతలతో జూమ్‌లో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారులు మున్సిపల్ ఎన్నికలపై సంబంధించి జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఓటరు పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసేటట్లు స్థానిక నాయకత్వం చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. దాదాపు రెండుగంటలు కొనసాగిన జూమ్ సమావేశంలో పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు. వివిధ సంస్థలతో నిర్వహింప చేసిన సర్వేలతో పాటు డీసీసీ అధ్యక్షుల నివేదికలు, నిఘా వర్గాల సమాచారం ఆధారంగా పార్టీకి ప్రతికూలంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇవాళ, రేపు స్థానిక నాయకత్వం ఓటర్లకు అందుబాటులో ఉండాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీజేపీకి లైఫ్ లైన్ అసదుద్దీన్ ఒవైసీయే




**మొదటిపేజీ తరువాయి** – బీజేపీకి లైఫ్‌లైన్ అసదుద్దీన్ ఒవైసీయేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఈరోజు తెరపడుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీ నాయకులు అసదుద్దీన్ ఒవైసీ పేరును ఎన్నిసార్లు తలుచుకుంటా రోనని ఎద్దేవా చేశారు. మజ్లిస్ పార్టీని చూపించి ఇంకా ఎంతకాలం ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. బీజేపీ తెల్లారితే అసదుద్దీన్‌నే తలుచుకుంటారని, ఆయనే వారికి దేవుడు అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై తీవ్రంగా మండిపడ్డారు. మోదీని చూసి ఓటు వేయాలని బీజేపీ నాయకులు చెబుతున్నారని, గల్లీ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు వచ్చాయని ఇప్పుడు బీజేపీ నేతలు వచ్చి కేంద్రం నుంచి నిధులు తీసుకు వస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధులు సహజంగానే వస్తాయని, వీరు తేవడమేమిటని అన్నారు. ప్రత్యేకంగా వారు ఏమైనా నిధులు తెస్తే చెప్పుకోవాలని అన్నారు. తెలంగాణ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 42 పైసలు వస్తున్నాయని, అదే బీహార్ రూపాయి చెల్లిస్తే ఆరు రూపాయలు వెళుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దక్షిణాదిను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక నిధులు ఇస్తున్నారని, ఈ వివక్షపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. భారీ ప్రాజెక్టులు అన్నీ ఉత్తరాదికే వెళు తున్నాయని ఆరోపించారు. కేంద్రం కొత్తగా ఇచ్చిన ప్రాజెక్టులు ఏవీ లేవన్నారు. పన్నెండేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నారని, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ తెలంగాణను పాలించిందని, కానీ వారు చేసిందేమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే మోరీని తీయడానికి మోదీ వస్తారా? బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు. తాము రెండేళ్లలోనే ఎన్నో పనులు చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, పదేళ్లు ఇవ్వని రేషన్ కార్డులను ఇచ్చామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. మరోమారు కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. తమకు ఓటు వేస్తే అభివృద్ధి పూచీ మాదే అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రచారంపై నిషేధం

**పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో మద్యంకల్లు దుకాణాలు మూసివేత: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (వార్త సంధ్య) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని ఆమన్‌గల్, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, మొయినాబాద్, శంకర్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరూ బహిరంగ ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఈ నెల 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులు, కల్లు దుకాణాలను పూర్తిగా మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈ నెల 13వ తేదీన కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు డ్రై డే అమల్లో ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు ఈ నెల 10వ తేదీన సెలవు ఉంటుందని తెలిపారు. అలాగే పోలింగ్ రోజు అయిన ఈ నెల 11వ తేదీన ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు, ప్రభుత్వప్రైవేట్ రంగ సంస్థలు, వాణిజ్య సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు ఉంటుందని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.



# నగరాభివృద్ధి , మౌలిక సదుపాయాల పెంపు ధ్యేయంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదనలు

**నగరాభివృద్ధి, క్రీడా మౌలిక వసతులపై నిర్ణయాలు**

**20 ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ అమోదం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, 2026 (వార్త సంధ్య) :** నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ లక్ష్యంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ 12వ సాధారణ సమావేశంలో మొత్తం 20 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండాలో ఉన్న 9 అంశాలతో పాటు 11 అదనపు అంశాలను స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చించి ఆమోదించారు. నగర మౌలిక వసతులు, రహదారుల అభివృద్ధి, క్రీడా సదుపాయాల విస్తరణ, పార్కులు, చెరువుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు.అజెండా అంశాల ప్రకారం, అల్వాల్ సర్కిల్27 పరిధిలోని లక్ష్మీనగర్‌లో శ్రీ లక్ష్మీ కళామందిర్ థియేటర్ ఎదుట బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి పరిపాలనా అనుమతి ఇచ్చి టెండర్లు పిలవడానికి ఆమోదం తెలిపారు. ఆస్తి పన్ను, ఖాళీ భూమి పన్ను విషయంలో జోనల్, డిప్యూటీ కమిషనర్లకు అప్పగించిన అధికారాల మేరకు కమిషనర్ తీసుకున్న నిర్ణయాలకు ర్యాటిఫికేషన్ ఇచ్చారు.కూకట్‌పల్లి జోన్, మూసాపేట సర్కిల్23, ఖానీదీ కాలనీ



5వ దశలోని క్రికెట్ ప్రాక్టీస్ పిచ్‌ల నిర్వహణ, ఆపరేషన్ కోసం తాజా ద్వారా ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లకు అనుమతి ఇచ్చారు. అలాగే ఖానీదీ కాలనీ 9వ దశలోని ఇండోర్ షటిల్ కోర్టు నిర్వహణకు ప్రస్తుత ఆదాయ వాటాపై 15 శాతం పెంపుతో నెలకు రూ.59,531 ప్రాథమిక ధరను ఖరారు చేసి ఆధారంగా టెండర్లు పిలవడానికి ఆమోదం తెలిపారు.బాలానగర్ ఫ్లైఓవర్ కింద ఉన్న ఓపెన్ స్పేస్‌ను క్రీడా ప్రాంగణంగా వినియోగించేందుకు ఒక సంవత్సరం పాటు (మరొక సంవత్సరం పొడిగించదగినది) అప్పగించేందుకు, అలాగే మూసాపేట సర్కిల్‌లో నెక్సస్ మాల్ ఫ్లైఓవర్ కింద ఉన్న క్రీడా ప్రాంగణ నిర్వహణకు తాజా ద్వారా టెండర్లకు అనుమతి ఇచ్చారు.చందానగర్ సర్కిల్ పరిధిలోని గ్రా&ఉ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాక్సింగ్ కోర్టు నిర్మాణానికి పరిపాలనా అనుమతి లభించింది. యూసుఫ్‌నగర్ (అల్లాపూర్)లోని వైకుంఠధామ హిందూ శ్మశానం నిర్వహణకు జూ×-ఎబఎ-దీ×ణ ప్రక్రియకు ఆమోదం తెలిపారు.అదనపు అంశాలుగా నడిమి చెరువు అభివృద్ధి, ఆనంద్‌నగర్‌మంసూరాబాద్ రోడ్, ప్రియదర్శిని పార్క్‌సరోజినీనగర్ రోడ్డు అభివృద్ధి, కామినేని జంక్షన్‌ఎన్‌హెచ్ 65 రహదారి విస్తరణ, కుషాయిగూడ, కాప్రా, నాచారం, ఉప్పల్, హెచ్ఎమ్‌టీ నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి.ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఉన్న ఎలివేటెడ్ కారిడార్‌కు 'శ్రీ బండారి రాజీ రెడ్డి కారిడార్'గా నామకరణం చేయాలన్న ప్రతిపాదనను సరైన నిర్ణయం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, మహ్మద్ సలీం, డా. ఆయేషా హుమేరా, బాత జబీన్, మహాలక్ష్మి, రామన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, వి. జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్పలతో పాటు అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో వైభవంగా 40వ వార్షిక క్రీడా మహోత్సవం



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 9(వార్త సంధ్య) :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 సంవత్సరాల ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటూ నిర్వహించిన 40వ వార్షిక ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమతుల్యతనిచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల నాలుగు దశాబ్దాల విజయగాథను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ నాగార్జున తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమ ఆరంభంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆహ్లాదకరమైన స్వాగత నృత్యం సభకు హాజరైన అతిథులను ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులు నిర్వహించిన శాసనబద్ధమైన పరేడ్, రిబ్బన్స్, రింగ్స్, శారీ యాక్టివిటీ, యోగ చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బాలబాలికలు రూపొందించిన పిరమిడ్స్, సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన మాస్ డ్రిల్, ఏరోబిక్స్ కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి పాఠశాల నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.పాఠశాల చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి పాఠశాల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవలందిస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కొనసాగిస్తామని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ప్రగతి పాఠశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి అంతర్గత ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, పిఈటిలు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రగతి పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలు రాయికల్ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# తంగడపల్లిలో ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**అన్నదానంతో తరించిన భక్తులు అన్నదాత మూలమడక ప్రభాకర్ గౌడ్ తిరుపతమ్మ దంపతులు.**

**అన్ని దానాల్లో అన్నదానమే గొప్ప సేవాభావంతో ఆకట్టుకున్న కార్యక్రమం**

**చేవెళ్ల,ఫిబ్రవరి 9 (వార్త సంధ్య) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల హాజరుతో ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. ప్రత్యేక పూజలు, ఆరాధనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అన్నదాత ప్రభు మూలమల్క ప్రభు తిరుపతమ్మ గారి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నప్రసాదానికి భక్తులు భారీగా తరలివచ్చారు. చిన్నారులు, వృద్ధులు అందరూ అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో నిర్వాహకులు సక్రమ ఏర్పాట్లు చేశారు. అన్నదానంతో భక్తులు తృప్తి వ్యక్తం





చేశారు.ఈ సందర్భంగా అన్నదాత ప్రభు మూలమల్క ప్రభు తిరుపతమ్మ మాట్లాడారు. దేవుని ఆశీర్వాదంతో భక్తులకు సేవ చేసే అవకాశం రావడం తనకు లభించిన అదృష్టమని తెలిపారు. భగవంతుడు ఇలాగే అవకాశం ఇస్తే మరిన్ని అన్నదాన కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. "అన్ని దానాల్లో అన్నదానమే గొప్ప" అనే మాటను గుర్తు చేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే నిజమైన పూజ అని అన్నారు. స్వామివారి కృపతోనే ఇది సాధ్యమైందన్నారు. అన్నదాన కార్యక్రమంపై భక్తులు, గ్రామ పెద్దలు ప్రశంసలు కురిపించారు. ఎక్కడా గందరగోళం లేకుండా అన్నప్రసాదం పంపిణీ జరిగింది. ఆలయ ప్రాంగణంలో ఆనందం, సంతృప్తి కనిపించింది. స్వామివారి సన్నిధిలో అన్నప్రసాదం స్వీకరించడం పుణ్యంగా భావించారు. సేవాభావంతో చేసిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామంలో ఐక్యత మరింత పెరిగిందని తెలిపారు.మొత్తంగా తంగడపల్లి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. గ్రామ పెద్దలు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు సజావుగా సాగాయి. స్వామివారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని భక్తులు కోరుకున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. చివరగా అందరూ స్వామివారి ఆశీస్సులు కోరుకున్నారు.

# కూటమి నాయకులు తిరుపతి లడ్డు కల్తీ అయ్యింది అన్న మాటలు పూర్తిగా కల్తీ మాటలే

**వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**కృష్ణాజిల్లా, బ్యూరో ఫిబ్రవరి 09,వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని,జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్ నివాసం నందు కూటమి ప్రభుత్వం తిరుపతి లడ్డు పై చేస్తున్న అసత్య ప్రచారంపై మీడియా సమావేశం ద్వారా ఖండించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.గతంలో టీటీడీ బోర్డు మెంబర్ గా పనిచేసినటువంటి సామినేని ఉదయభాను లడ్డులో జంతు కొవ్వు కలిసింది అనటంలో హాస్యాస్పదము ఉంది, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.రాజకీయంగా విమర్శ చేయాలనే విమర్శ తప్ప ఇందులో ఎక్కడ వాస్తవాలు లేవు.వైఎస్ఆర్సిపి హయాంలో ఎక్కడా లేనివిధంగా దేవాలయాలు అభివృద్ధి జరిగింది, శ్రీ వాణి టెస్ట్ అని పెట్టి ఈ రాష్ట్ర లో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేసిన ఘనత జగన్ గారిదే.జగ్గయ్యపేట నియోజకవర్గం లో కూడా 30 దేవాలయాలకు ఉచితంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షలు అందించారు.అదేవిధంగా టిటిడి కళ్యాణ మండపం కూడా ఆనాడే ప్రారంభోత్సవం అయిన చిన్న చిన్న మౌలిక సదుపాయాలు పూర్తి చేసి, ఇప్పటికీ ప్రజలకు ఉపయోగంలోకి తీసుకోరాలేని కూటమి ప్రభుత్వం.విమర్శలు చేసేటప్పుడు గతంలో టీటీడీ ద్వారా ఏ విధంగా అభివృద్ధి చేశాం ఇప్పుడు ఏ విధంగా అభివృద్ధి చేశామో చూసుకొని విమర్శలు చేయాలి.పథకాల మీద ప్రజా సమస్యల మీద, ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, శాంతి భద్రతలు లా అండ్ ఆర్డర్ పై దృష్టి




పెట్టాలి.లడ్డు లడ్డు అని చెప్పేసి హిందూ మనోభావాల్ని దెబ్బతీసే విధంగా చేస్తున్నారని దీనికి త్వరలో తగిన మూల్యం చెల్లించుకుంటారని ఎద్దేవా చేశారు.కేవలం రాజకీయం వాడుకోవడానికి తిరుమల తిరుపతి లడ్డూని తెరపైకి తీసుకువచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.ఇప్పటికైనా లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం తప్పు జరిగిందని తెలుసుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి క్షమాపణ చెప్పాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళ అధికారి ప్రతినిధి సంపత్ విజిత, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, నియోజకవర్గ చేతి వృత్తుల విభాగా అధ్యక్షులు రాగి గోవర్ధన్, మండల ఆర్టిఐ విభాగ అధ్యక్షులు కొంచెం మోషే, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడికందుల సత్యనారాయణ,బలుసుపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం ప్రభాకర్,మండల రైతు విభాగ కార్యదర్శి గోళ్ళ రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, గాలం గోపి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

**సాధారణ పరిశీలకులు మాయాంక మిట్టల్, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహణ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 (వార్త సంధ్య) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు మాయాంక మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సమక్షంలో జరిగింది.ఎన్నికలు నిర్వహించాల్సిన ఆరు మున్సిపాలిటీలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్స్‌లను మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని పేర్కొంటూ, ఎవరైనా పోలింగ్ విధులకు గైర్హాజరైనట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం పాటించాలని అధికారులకు సూచించారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా పరిషత్ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్, జీఎం డీఐసీ శ్రీలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన


**వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి**



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 09 :** ఓంకార్ నగర్ కాలనీ ఫేజ్2లోని రోడ్ నంబర్ 2 & 3 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ పాల్గొన్నారు.అలాగే అభ్యుదయ నగర్ కాలనీ అధ్యక్షుడు గంగి రెడ్డి ,క్రిస్టిన్ కాలనీ అధ్యక్షుడు హరిందర్ రెడ్డి ,ఓంకార్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీను,ఓంకార్ నగర్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,ఖజానాదారు కడియం రవి కుమార్,ఉపాధ్యక్షులు సర్వయ్య, రాంస్వామి,సహాయ కార్యదర్శులు సురేష్, శ్రీనివాస్ రెడ్డి,కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వనస్థలిపురం డివిజన్‌లో అన్ని కాలనీల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# జగిత్యాల ఎంసిహెచ్ లో అండాశయ కణితి తొలగింపు

**4 గంటలు కష్టపడి ఆపరేషన్ చేసిన డాక్టర్లు**



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 9(వార్త సంధ్య) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సుమారు నాలుగు గంటలపాటు కష్టపడి అరుదైనా ఆపరేషన్ చేసి మహిళా కడుపులోని పెద్ద కణితిని తొలగించి ఆమెను ప్రాణాపాయం నుండి రక్షించారు.జగిత్యాల ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిలోనీ ఓబీజీ వైద్యులు అరుణ, మాధవిలు 36 వారాల గర్భిణీ పరిమాణనికి అనుగుణంగా ఉన్న ఎడమ అండాశంలో కణితితో ఉన్న 36 ఏళ్ల మహిళా కడుపులో ఉన్న పెద్ద కణితిని అన్వేషత్మాక లాపరోటమి ఆపరేషన్ చేసి తీసివేశారు.మునుపటి 3 లోయర్ -సెగ్మెంట్ సిజెరియన్ విభాగాల చరిత్ర కలిగిన గ్రావిడ 3 ఫారా రోగి ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వ డాక్టర్లు అరుణ, మాధవి లు ఎంతో కష్టపడి ఆమెకు ప్రాణాంతకశీగా ఉన్న కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించి రోగినీ బ్రతికించిన సంఘటన పట్ల కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను అభినందించారు. కడుపులోంచి తొలగించిన కణితి నిర్ధారణ కోసం హిస్టోపాథాలాజికల్ పరీక్ష కోసం పంపించినట్లు డాక్టర్లు అరుణ, మాధవిలు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల ప్రత్యేక అధికారి. జిల్లా పరిషత్ సిఈవో గౌతమ్ రెడ్డి



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 9 (వార్త సంధ్య) :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలో ఎన్నికల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై అధికారులకు సూచనలు పలు చేశారు.పోలింగ్ రోజున వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కార్యాలయంలో పీవో మెటీరియల్ నిల్వలను తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి లభ్యతపై సమీక్ష నిర్వహించారు.ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరగాలని సూచించారు.ఎటువంటి లోపాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అన్నారు.పోలింగ్ రోజున శాంతియుత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎం.పి.డి.వో చిరంజీవి, ఏఈ లక్ష్మి, మున్సిపల్ మేనేజర్ వెంకటి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ అందుకే ఆలస్యమైంది

**క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రభాకర్‌రావును భారత్‌కు తీసుకురావడానికి కేంద్రం సహకరించలేదని వ్యాఖ్య**

**సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్‌రావును భారత్‌కు తీసుకొచ్చామన్న రేవంత్**




ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావును భారత్ రప్పించేందుకు కేంద్రం సహకరించలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం 20 నెలలుగా విదేశాల్లోనే ఉన్న ఆయనను సుప్రీంకోర్టు ఆదేశాలతో భారత్‌కు రప్పించామని చెప్పారు. ఆయనను తీసుకొచ్చిన తర్వాత విచారణ వేగం పెరిగిందని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జమిలీ ఎన్నికలు జరుగుతాయని మహిళల రిజర్వేషన్ కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. జనగణన తర్వాతే పునర్విభజన ఉంటుందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌తో మనకే నష్టమన్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ లేదన్నారు. కవిత జైలుకెళ్తే సీఎం అవుతారన్న ఉద్దేశంతో కేటీఆర్, హరీశ్‌రావులు పోటీ పడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

**ఆ విషయంలో నాకు ఎలాంటి సంబంధం లేదు :** కాళేశ్వరంపై సీబీఐ విచారణకు కేంద్రం నిరాకరిస్తే అప్పుడు రాష్ట్రమే చేస్తుందని కానీ ఎటూ తేల్చడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. కవిత అంశంలో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఆడబిడ్డలను సరిగా చూసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని వ్యాఖ్యానించారు. గతంలో ఏపీ, మహారాష్ట్ర, బిహార్‌లో కూడా సోదరులపై సోదరిలు ఇలాగే చేశారని వారి వెనక కూడా తానే ఉన్నానా అని రేవంత్ ప్రశ్నించారు. అధికారం ఉన్నప్పుడు అందరూ కలిసి ఉన్నారని, ఇప్పుడు గొడవ పడుతున్నారన్నారు. వారి విబేధాలను ఉపయోగించుకోవాల్సిన అవసరం లేదని, అందరినీ కలిపి ఓడించే అధికారంలోకి వచ్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**2029లోనే జమిలి ఎన్నికలు ఉంటాయి :** తిరుమల లడ్డూ వ్యవహారం పక్క రాష్ట్రానికి సంబంధించిన అంశమని తోసిపుచ్చిన రేవంత్ రెడ్డి, రాష్ట్రంలోని దేవాలయాల్లో విజయ డెయిరీ నెయ్యినే వాడాలని స్పష్టం చేసినట్టుగా తెలిపారు. కొన్ని జిల్లాలను రద్దు చేస్తారన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. జనగణన ప్రక్రియలో భాగంగా వచ్చే ఏడాది మార్చి వరకు జిల్లాల సరిహద్దులు మార్చడానికి అవకాశమే ఉండదని వివరించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు 2028లో జరగవని 2029లోనే జమిలి ఎన్నికలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. జనాభా ప్రతిపాదికన జరిగే డీలీమిటేషన్ వల్ల మనకే నష్టమని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి జిల్లాల పునర్వ్యవస్థీకరణ లేదని వెల్లడించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో జనగణన, కులగణన, నియోజకవర్గాల పెంపు, పునర్విభజన, మహిళ రిజర్వేషన్లు, జమిలీ విధానం అంశాలు ప్రధానంగా ప్రభావం చూపుతాయని రేవంత్ రెడ్డి అన్నారు. భాష విషయంపై స్పందిస్తూ సందర్భానుసారంగా మాట్లాడాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని తీవ్రమైన పదజాలంతో మాట్లాడారన్నారు. వారి నేపథ్యం ప్రకారం చూస్తే ఇప్పటికి వచ్చిందే చాలా పెద్ద అవకాశమని, అధికారం పోయాక తెలంగాణ తమ సొత్తు అన్నట్లు వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. ఏళ్ల తరబడి పాలించిన చక్రవర్తులు కూడా అధికారం కోల్పోయిన సందర్భం ఉందని ప్రక్రియను ఎవరైనా అంగీకరించాల్సిందేనన్నారు. తెలంగాణ కేంద్రానికి రూపాయి చెల్లిస్తే అక్కడి నుంచి 42 పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. యూపీ రూపాయి చెల్లిస్తే అక్కడి నుంచి 2 వస్తున్నాయన్నారు. బిహార్ రూపాయ చెల్లిస్తే అక్కడి నుంచి 6 రూపాయలు వస్తున్నాయన్నారు. దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. "ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు కీలక వ్యక్తి. ఆయన 20 నెలలుగా విదేశాల్లో ఉన్నారు. ప్రభాకర్‌రావును భారత్‌కు తీసుకురావడానికి కేంద్రం సహకరించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అతడిని భారత్‌కు తీసుకొచ్చాం. ఆయన రాగానే విచారణ వేగవంతం అయింది. కవిత జైలుకు పోతే సీఎం అవుదామనిహరీశ్, కేటీఆర్ ఎదురుచూస్తున్నారుద.

# ఎయిర్‌పోర్టులో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సచిన్

**ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు**

**విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన క్రికెటర్ సచిన్ టెండూల్కర్**

**ఇద్దరి మధ్య కాసేపు కొనసాగిన ఆత్మీయ సంభాషణ**

**అంతకుముందు పార్టీ ఎంపీలతో లాంజ్‌లో సమావేశమైన ముఖ్యమంత్రి**

**కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు రాజధానికి వెళ్లిన సీఎం**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర మంత్రులతో సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబును క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిద్దరి మధ్య ఈ భేటీ జరిగింది.వివరాల్లోకి వెళితే, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఎయిర్‌పోర్టులోని లాంజ్‌లో ఎంపీలతో కలిసి ఆయన కొద్దిసేపు సమావేశమయ్యారు.అదే సమయంలో విమానాశ్రయంలో ఉన్న సచిన్ టెండూల్కర్.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అక్కడే ఉన్నారని తెలుసుకున్నారు. వెంటనే ఆయన వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఇద్దరు ప్రముఖులు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఇది పూర్తిగా ఊహించని, మర్యాదపూర్వక భేటీ అని తెలుస్తోంది.ఎంపీలతో సమావేశం, సచిన్‌తో సంభాషణ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలోని 1 జన్ పథ్‌లో ఉన్న తన అధికారిక నివాసానికి బయలుదేరి వెళ్లారు. తన పర్యటనలో భాగంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.




# ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మలమంటి ఏలియా డిమాండ్**



**కృష్ణాజిల్లా బ్యూరో ,ఫిబ్రవరి 09, వార్త సంధ్య ) :** జిల్లా పరిధిలోని,ఎ.కొండూరు మండలం, తిరువూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా నాయకులు మలమంటి ఏలియా బాబు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, హత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి వేగవంతంగా న్యాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం. రమేష్ మాదిగను గుర్తుతెలియని దుండగులు పక్కా ప్రణాళికతో ట్రాక్టర్‌తో ఢీకొట్టి, అనంతరం ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేసిన ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా నిలిచిన రమేష్‌ను లక్ష్యంగా చేసుకుని దారుణంగా హత్య చేయడం ఖండనీయమని అన్నారు. ఈ హత్య వెనుక పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్యకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. రమేష్ హత్యకు బాధ్యులైన నిందితులపై ఐపీసీ సెక్షన్ 120(ఎ), 34, 149 కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే హత్యకు గురైన రమేష్ కుటుంబ సభ్యులకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో కొంగల కృష్ణ, బాలమర్తి వెంకటరత్నం, కోట కృష్ణ, బుడుపుల మల్లయ్య, బాలమర్తి యేసురత్నం, జాల రామకృష్ణ, కోట యేసు, బి.వి. రత్నం, ద్వారక, మట్టగుంజ సామేలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలలో శంకుస్థాపన

**బి.యన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 09 :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా వర్షపు నీటి పైప్ లైన్ మరియు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.

1. పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో 25.00 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం
2. బి.యన్ రెడ్డి నగర్ కాలనీలో 21.30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం
3. బి.యన్ రెడ్డి నగర్ కాలనీలో వర్షపు నీటి పైప్ లైన్ కొరకు 53.00 లక్షల రూపాయలు మంజూరు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పలు కాలనీలలో వర్షపు నీటి పైప్ లైన్ మరియు సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు తూము భూపాల్ రెడ్డి, దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతాపురం ప్రభాకర్ రెడ్డి, ధనరాజ్,ఉపాధ్యక్షులు రాములు,, నవీన్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, అజయ్, కాశిరెడ్డి, హరి గోపాల్, రామచంద్ర మూర్తి, సూర్యనారాయణ, లక్ష్మారెడ్డి, మణిపాల్ రెడ్డి, అమర్నాథ్, పెంటారెడ్డి, సత్తిరెడ్డి, బి. యాదగిరి, జె. కర్ణాకర్, బి. రాజిరెడ్డి, వి.వీరేష్ గౌడ్,ఏ. ప్రభాకర్ రెడ్డి,తూము బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి,బి.లోకేశ్వర్ రెడ్డి, విజేందర్ రెడ్డి,శశి భూషణ్ రెడ్డి మరియు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ తో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 09 :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆగమయ్య నగర్ కాలనీలో ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వర్షాకాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఒక కీలక అడుగు పడిందని రూ.64.00 లక్షల వ్యయంతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ పనుల ప్రారంభోత్సవాన్ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షం పడితే చాలు ఆగమయ్య నగర్ సహా వనస్థలిపురం పైభాగం కాలనీల నుండి వచ్చే వర్షపు నీటితో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించడమే మా లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ డ్రైన్ లైన్ పనులు చేపట్టామని తెలిపారు. గతంలో చిన్న వర్షానికే రోడ్లు మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ నిర్మాణంతో కాలనీ ముంపు సమస్యకు శాశ్వత విముక్తి లభించనుందని హర్షం వ్యక్తం చేశారు. కాలనీ సంక్షేమ సంఘంలో ఉన్న మహిళలు పట్టుదలతో పురుషులతో సమానంగా ఎప్పటికప్పుడు కాలనీ సమస్యలు మరియు అభివృద్ధి పనుల విషయాలను తనతో మానిటరింగ్ చేస్తూ కృషి చేసిన విధానాన్ని అభినందించి వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, కాలనీ అధ్యక్షుడు యాదయ్య, వసుధ రెడ్డి, సుజాత, శ్రీరాములు, జనార్దన్ రెడ్డి, ఉమేష్, సతీష్, వెంకటయ్య, వసంతి, సరస్వతి, హకీమాబాద్ కాలనీ అధ్యక్షుడు ముక్రం భాయ్ మరియు వివిధ పార్టీల నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్, దామోదర్ గౌడ్, లింగా చారి, అనిల్, సౌరాల నవీన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 80 గ్రాముల బంగారం, 300 గ్రామల వెండి స్వాధీనం చేసుకున్న నాగోల్ పోలీసులు




**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 09 :** ఇంటి తాళాలు పగలగొట్టి రాత్రివేళల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అగు మండే విజయ్‌కుమార్‌ను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరేల్లి గ్రామం, శ్రీ రుద్ర బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ నంద కిషోర్ ఇంట్లో జనవరిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు.ఈ ఘటనలో బాధితుడు డాక్టర్ నంద కిషోర్ ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, విలువైన వస్తువులు చోరీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడి వద్ద నుంచి చోరీకి సంబంధించిన సొత్తును రికవర్ చేసినట్లు నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ వెల్లడించారు.సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అందించిన సమాచారం వరకు వివరాలు ఇలా ఉన్నాయి.నిందితుడు విజయ్‌కుమార్ చర్లపల్లి జైలులో పరిచయం అయిన మరో పాత నేరస్తుడు దెరింగుల హరిబాబుతో కలిసి మేడ్చల్, పఠాన్‌చేరు, కీసర, మేడిపల్లి, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళల్లో ఇంటి తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.నిందితుడి నుంచి 8 తులాల బంగారం, మూడు గ్రాముల వెండి, 8 చేతి గడియారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు.అరెస్టు అనంతరం నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరిచి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ కేస్. ను చెందించడం లొ కృషి చేసిన ఎస్.ఐ శివ నాగ ప్రసాద్, హేడ్ కాన్స్టేబుల్ శంషాద్దీన్, క్రైమ్ కాన్స్టేబుల్ సుభాష్, సాయిష్ ను సి.ఐ అభినందించారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 09 :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి సిద్ధార్థ కాలనీలో సుమారు 26.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజ్, వరద నీటి కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించే దిశగా తమ పాలన కొనసాగుతోందని అన్నారు.సాయి సిద్ధార్థ కాలనీలో చాలా కాలంగా ఎదురవుతున్న రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు ఈ సీసీ రోడ్ల పనులు మంజూరు చేయడం జరిగిందని, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో కూడా డివిజన్‌లోని అన్ని కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గణేష్, మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,వెంకటేష్, నాగరాజ్, లింగయ్య, నరసింహ, రవి, వెంకట చారి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు, బిజెపి నాయకులు ఇట్టబోయిన నరసింహ, ఎర్ర శ్రీకాంత్ కురుమ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రథం బజార్లో ఊరు పేరు లేకుండానే లక్షల్లో వ్యాపారం

**కనీసం షాపు పేరు లేకుండానే వ్యాపార నిర్వహణ**

**నిద్ర వ్యవస్థలో సంబంధిత అధికారులు**



**కృష్ణాజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 09, వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,నందిగామ కేంద్రంగా మళ్లీ తిరిగి కల్తీ నూనెల దందా కల్తీ నూనెతో ప్రజల ప్రాణాలతో చలగాట మాడుతున్న వ్యాపారులు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతోపాటు కల్తీ సరకుల విక్రయాలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కల్తీ నూనె విక్రయాలు జోరుగా కొనసాగుతుంది.వీటి వల్ల ప్రజలు మోసపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రతీ మనిషి ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకునే వరకు తినే ఆహారంలో ఎక్కువగా వినియోగించేది వంట నూనెలను మాత్రమే. అలాంటి వంట నూనెలను నందిగామలో కొంతమంది మాఫియాగా ఏర్పడి కల్తీ చేస్తూ దానిని యథేచ్ఛగా ప్రజలకు విక్రయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.ఈ వ్యాపారం అంతా కూడా నందిగామ కేంద్రంగా సాగుతూ నందిగామ పరిసర ప్రాంతాలకు ఈ నూనెలను సరఫరా చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నారు.అయితే వీరి వ్యాపారానికి ఇటీవల కాలంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.అయినా వీరి వ్యాపారానికి అడ్డు కట్టలేదు. అధికారులు రావడం తనిఖీలు చేయడం మా వ్యాపారం యధాతధ కొనసాగుతూనే ఉంటుందని వారి మాటగా ప్రజలు అంటున్నారు. కల్తీ నూనెల వ్యాపార బాగోతం.

# రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలు

### కావలిలో గరిష్ఠంగా 35 డిగ్రీలు
### ఏపీలో ఎండలు మొదలయ్యాయ్
### శీతాకాలం పూర్తి కాకముందే ప్రతాపం చూపుతున్న భానుడు

శీతాకాలం పూర్తి కాకముందే రాష్ట్రంలో భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. క్రమంగా ఎండ తీవ్రత పెరుగుతోంది. ఆదివారం రాష్ట్రంలో సాధారణం కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కావలిలో అత్యధికంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రాష్ట్రంలోని దక్షిణ కోస్తాలో రాబోయే 2 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమలోని జిల్లాల్లో మాత్రం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు తగ్గొచ్చని పేర్కొంది. బాపట్ల, నరసాపురం, కావలి, ఒంగోలు తదితర ప్రాంతాల్లో సాధారణం కంటే 2-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తా జిల్లాలు, కేంద్రపాలిత ప్రాంతం యానాంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు సాధారణం కంటే ఎక్కువగా, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అంచనా వేస్తోంది.గత ఏడాది కూడా: గత ఏడాది కూడా ఫిబ్రవరి నెల మొదటి వారంలోనే ఎండలు విజృంభించాయి. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. ఏటా మార్చి-ఏప్రిల్‌లో మంట పుట్టించే ఎండలు ముందే చుక్కలు చూపించాయి. ఫిబ్రవరి మొదటి వారం దాటకముందే, శివరాత్రికి శివ శివ అంటూ చలి సెలవు తీసుకోక ముందే సూర్యుడు చెలరేగి పోయాడు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. అసాధారణ వేడి ఉక్కపోతే ఉక్కిరిబిక్కిరి చేశాయి.

**అమెరికాలోని 10 రాష్ట్రాల్లో ట్రంప్ 'ఎమర్జెన్సీ' ప్రకటన- 14వేలకు పైగా విమానాల రద్దు**

శరీరాన్ని చల్లబర్చుకోవడానికి: ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు 35డిగ్రీలకు మించి నమోదవుతున్నాయి. మరో ఐదారు డిగ్రీలు పెరిగితే అడుగు బయటకు పెట్టే పరిస్థితి ఉండదు. చలికాలంలో కాస్త రిలాక్స్ కోసం టీ, కాఫీ తీసుకోవడం సహజమే. ఎండాకాలంలో ఉపశమనం ప్రకృతి సిద్ధమైన పానీయాలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. టీ, కాఫీ బదులు పళ్ల రసాలు, పానీయాలు తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

**"లంబసింగి"లో అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు - దేశంలో శీతల గ్రామం ఎక్కడుందో తెలుసా?**



ఎండాకాలంలో ఎక్కడెక్కడో పని చేసుకొని ఇంటికి వచ్చేసరికి అలసట వచ్చేస్తుంది. చిన్న చిన్న పనులకే నీరసపడిపోతుంటాం. అలవాటు ఉన్న వాళ్లు అలసట బారి నుంచి ఉపశమనం పొందడానికి టీ, కాఫీ తీసుకుంటారు. కానీ వేసవిలో వేడి పదార్థాలు పెద్దగా రుచించవు. కాస్త చల్లచల్లగా ఏవైనా పళ్లరసాలు తీసుకుంటే బాగుంటుంది అనిపిస్తుంది. సహజ పానీయాలైన పళ్ల రసాలను తీసుకోవడమే మంచిదని, తద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని, అలసట దూరమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

**కొబ్బరి నీళ్లు:** వేసవి దాహార్తి తీర్చుకోవడంలో చాలా మంది కొబ్బరి నీళ్లకే మొగ్గు చూపుతారు. ప్రకృతి సిద్ధమైన కొబ్బరి నీళ్లు శరీరానికి ఎంతో మేలు చేయడంతో పాటు శరీరాన్ని నాజూగ్గా ఉంచడంలో సహకరిస్తాయి. బాగా అలసటగా అనిపించినప్పుడు కొబ్బరి నీళ్లలో నిమ్మరసం, తేనె, పుదీనా లేదా కొత్తిమీర, సబ్జా గింజలు వేసుకుని తాగితే చాలు. నోటికి రుచిగా ఉండడంతో పాటు అలసటను తగ్గించడంలో కొబ్బరినీళ్లు మేలు చేస్తాయి.

# ఉగాదికి లక్ష టిడ్కో ఇళ్లు పంపిణీ

### ఏపీ వ్యాప్తంగా సిద్ధమైన లక్ష టిడ్కో గృహ సముదాయాలు
### ఉగాది సందర్భంగా సీఎం చేతులమీదుగా లబ్ధిదారులతో గృహప్రవేశాలు
### నిర్వహించాలని నిర్ణయించిన అధికారులు



రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహ సముదాయాల్లో పూర్తయిన లక్ష గృహాలను రానున్న ఉగాదికి లబ్ధిదారులకు అందించనున్నారు. ఇందులో 300 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ఇళ్లు 54,934 - 365 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్నవి 16,223 - 430 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్నవి 28,986 ఉన్నాయి.ఉగాది సందర్భంగా సీఎం చేతులమీదుగా లబ్ధిదారులతో గృహప్రవేశాలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. వైఎస్సార్సీపీ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయకుండా పాడుపెట్టగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసింది. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు తెచ్చిన అప్పులను ఇతర అవసరాలకు మళ్లించింది.జూన్ నాటికి అందించేలా ప్రణాళికలు: లబ్ధిదారుల వాటాగా బ్యాంకుల నుంచి రుణం తీసుకుని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి వారికి అప్పగించకుండా తీవ్ర ఇక్కట్లకు గురిచేసింది. చాలామంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు నిరర్థక ఖాతాలుగా మారాయి. అయితే ఆ తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమస్యలన్నీ ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ఇళ్ల నిర్మాణాలను, మౌలిక వసతులను పూర్తి చేసింది.టిడ్కో ఇళ్ల నిర్మాణానికి హడ్కో రుణాన్ని తీసుకునేందుకు వైఎస్సార్సీపీ హయాంలో రెండేళ్లుగా అధికారులు ప్రయత్నించారు. ఇదిగో, అదిగో అనడమే తప్ప ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదు. దాంతో ఫలితంగా బ్యాంకులైతే పూర్తిగా వెనకడుగు వేశాయి. కానీ తాజాగా ప్రభుత్వ గ్యారంటీతో రూ.4.451 కోట్ల రుణాన్ని ఇచ్చేందుకు హడ్కో ముందుకొచ్చింది. ఇది కాకుండా లబ్ధిదారుల వాటా మరో రూ.1500 కోట్ల వరకు సమకూరనున్నాయి. దీంతో మొత్తం నిర్మాణాలు జూన్ నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా ఇప్పటికే అధికారులు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సకాలంలో పూర్తి చేయకపోగా గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా వేధించింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణ పనులు చేసిన వారికీ బిల్లులను ఎగ్గొట్టింది. ఇవన్నీ కలిపి దాదాపుగా రూ.500 కోట్లు పెండింగ్ బకాయిలను పెట్టింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ నిధులను చెల్లించడంతోపాటు పనుల్లో ఏ విధమైన జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు గుత్తేదారులకు చెల్లింపులను చేస్తోంది.పట్టణ ప్రాంతాల్లోని 2.61 లక్షల టిడ్కో ఇళ్లను జూన్ నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఆ ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులకు ఏపీ టిడ్కో రూ.4,451 కోట్ల మేర హడ్కో నుంచి తీసుకునే రుణానికి ప్రభుత్వం హామీ ఇచ్చేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.గతంలో జగన్ ప్రభుత్వం చేపట్టిన 2.16 లక్షల గృహాల్లో 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 77 వేల గృహాల్ని దాదాపు పూర్తి చేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో 64 వేల ఇళ్లు 50 - 75శాతం మేర పూర్తికాగా, ఇంకో 49 వేల గృహాలు 25 - 50శాతం వరకు, 1.20 లక్షల ఇళ్లు 25శాతం లోపు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నా వైఎస్సార్సీపీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు.నిర్మాణాలను తిరిగి పునఃప్రారంభించాలంటే రూ.7,517 కోట్లు అవసరమని, పైగా జగన్ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకొని ఇతర అవసరాలకు మళ్లించిందని పేర్కొన్నారు. రుణ మారిటోరియం గడువు పూర్తి కావడంతో బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని, పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏలుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితిని సీఎం చంద్రబాబుకు వివరించడంతో పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏ కాకుండా రూ.102 కోట్ల విడుదలకు అంగీకరించారని వెల్లడించారు.

# ఎన్నికల్లో వేసే ఓటు 5 రకాలు - మీరు వేస్తున్నది ఏ రకమో మీకు తెలుసా?

### ఓటు వినియోగించుకొనే పద్ధతులు ఐదు రకాలు
### ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం రేట్ల నిర్ణయం
### ఈ ఇంట్రస్టింగ్ విషయాలు మీకు తెలుసా?



రాష్ట్రంలో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరగగా, మరికొన్ని గంటల్లో పురపాలక ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అయితే ఎలక్షన్స్ ఏవైనా ఓటు మాత్రం ఒక్కటే. కానీ మీరు ఓటు వినియోగించుకొనే పద్ధతులను అనుసరించి అవి ఐదు రకాలు ఉంటాయి. అవి ఏంటంటే?ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ముందుగానే వేసే ఓటును 'పోస్టల్ బ్యాలెట్'గా పిలుస్తారు.పోలింగ్ రోజు వేసే ఓటును సాధారణ ఓటు అంటారు.నగరానికి దూరంగా ఉండి, పోలింగ్ రోజున రాలేకపోయిన సైనికులు తదితరులు వేసే ఓటును 'సర్వీస్ ఓటు' అంటారు.ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేయలేని సిబ్బంది స్పెషల్ పర్మిషన్ తీసుకుని, తమకు బదులుగా వేరొకరితో ఓటు వేయించడాన్ని 'ప్రాక్సీ ఓటు' అంటారు.ఓటరును పోలింగ్ ఏజెంట్ సవాల్ చేసిన సమయంలో ఓటరు ఓటు వేయడానికి ముందు నిర్ధారించి వేసే దాన్ని 'ఛాలెంజ్ ఓటు' అంటారు.మీరు పోలింగ్ కేంద్రానికి చేరుకునే సమయానికి వేరొకరు మీ ఓటును అప్పటికే వేసి ఉంటే, మీరు మళ్లీ వేసే ఓటును 'టెండర్ ఓటు' అంటారు. దీనిని బ్యాలెట్ పెట్టెలో వేయకుండా, ఎన్నికల అధికారి వద్ద ఒక ప్రత్యేక కవరులో ఉంచుతారు. ఈ ఓటును ఓట్ల లెక్కింపు రోజున పరిగణనలోకి తీసుకుంటారు.

**పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షలు :** నగర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం ఓ రేటును నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల పాలనాధికారులు మున్సిపల్, పట్టణ పాలక కమిషనర్లకు వివరాలు పంపించారు. వీటిని అభ్యర్థులకు సరఫరా చేసి ధరల పట్టిక ప్రకారంగానే ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచారంలో ఉపయోగించే 63 అంశాలతో ప్రతిదానికో ధరను నిర్ణయించారు. వాటి సైజు, విస్తీర్ణం ప్రకారంగా రేట్లను నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షల్లోపు ఖర్చు చేయాల్సి ఉంటుంది.చికెన్ బిర్యానీ రూ.100, మటన్ బిర్యానీ రూ.120 : వస్త్ర బ్యానర్లు 100 నుంచి 10,000 విస్తీర్ణం వరకు రూ.6 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుంది. సైకిల్ రిక్షా నుంచి ఇన్నోవా వరకు రూ.400 నుంచి రూ.3,500, హోటల్ గదుల అద్దె రూ.1500 నుంచి రూ.2 వేలు, హోర్డింగ్‌లు రూ.7 వేల నుంచి రూ.10 వేలు, వాహన డ్రైవర్ (రోజుకు) బొలెరోకు రూ.3 వేలు, కార్యకర్తకు రూ.500, వీఐపీ కుర్చీకి రూ.1000, సోఫాకు రూ.1500, ప్లాస్టిక్ కుర్చీకి రూ.20, టేబుల్‌కు రూ.500. జెండాకు రూ.30, ప్రచార తోరణం 100 ఎస్.ఎఫ్.టి రూ.10 వేలు, శాఖాహార భోజనం రూ.80, మాంసాహారం రూ.150, చికెన్ బిర్యానీ రూ.100, మటన్ బిర్యానీ రూ.120, లెమన్ రైస్ 80, వైట్ టెంట్ రూ.3 వేలు, షామియానా రూ.1500, వేదుక మందిరం అద్దె రూ.20 వేలు, ద్విచక్ర వాహనం పెట్రోల్ ఛార్జీలు రూ.200, టీ-షర్టు రూ.100, జెండా రూ.30, టోపీ రూ.40, వాటర్ బాటిల్ రూ.20, వాటర్ ప్యాకెట్ రూ.1, వాటర్ క్యాన్ 20 లీటర్లు రూ.10, పార్టీ గుర్తుతో మాస్కులు రూ.8, వేదికపైన పూలతో అలంకరణ రూ.2 వేలు, లౌడ్ స్పీకర్లు రూ.2500 నుంచి రూ.3500, మల్టీకలర్ పోస్టర్లు 1,000 నుంచి 10 వేల వరకు రూ.5 వేల నుంచి రూ. 3.6 లక్షలు, వీడియో, కెమెరా ఛార్జీలు రూ.3 వేలు, డప్పులు ఒక్కొక్కరికీ రూ.700, కళా బృందాలు ఒక్కొక్కరికి రూ.1000, టీ రూ.10, టపాకాయలు 1 కిలోకు రూ.800, గజమాల రూ.1000, పవర్ జనరేటర్ రూ.5 వేల నుంచి రూ.7 వేలు.

**45 రోజుల్లో సమర్పించాలి :** జిల్లా పాలనాధికారులు పేర్కొన్న ధరల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు వాడవాడలా తిరుగుతూ ప్రచారాలను వీడియోల్లో చిత్రీకరించి ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చు జాబితాలో చేర్చనున్నారు. అభ్యర్థులు లెక్కలు తక్కువగా చూపించినా, ఎన్నికల అధికారులు తీయించిన వీడియోల ప్రకారం వ్యయం నిర్ధారించనున్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచినా, ఓడినా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి 45 రోజుల్లో పూర్తిస్థాయిలో ఖర్చు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. లేదంటే గెలుపొందిన అభ్యర్థి ఎన్నికను రద్దు చేస్తారు. ఓడిన అభ్యర్థులు రానున్న మూడేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లోనైనా పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### కాలినడకన తరలొస్తున్న భక్తులు
### శ్రీశైల క్షేత్రానికి కాలినడకన వస్తున్న భక్తులు
### భక్తుల కోసం దేవస్థాన యంత్రాంగం ఏర్పాట్లు
### క్యూలైన్లలో మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు పంపిణీ



శ్రీశైల మహాక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇవాళ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేడు ప్రారంభమయ్యాయి. ఆలయ ఛైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఉత్సవాలకు ప్రారంభ పూజలు చేశారు. ఈరోజు రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సాధారణ భక్తులకు స్పర్శ దర్శన ఏర్పాటు చేశారు. జ్యోతిర్ముడి కలిగిన శివదీక్ష భక్తులకు ఈ నెల 12 వరకు మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. రేపటి(సోమవారం) నుంచి 18 తేదీ వరకు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం జరగనుంది.శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు కాలినడకన వస్తున్నారు. ఈసారి సుమారు 10లక్షలకు పైగా భక్తులు వస్తారన్న అంచనాతో దేవస్థానం యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం అదనపు క్యూలైన్లు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు :**

శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనానికి ఉచిత, రూ.200 శీఘ్ర దర్శనం, రూ.500 అతిశీఘ్ర దర్శనం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కరెంట్ బుకింగ్, ఆన్‌లైన్ ద్వారా దర్శనం టికెట్లను అందుబాటులోకి తెచ్చారు.

15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయంత్రం 5 గంటలకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు ప్రభోత్సవం, రాత్రి 10 గంటల నుంచి లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, రాత్రి 12 గంటలకు కల్యాణం జరుగనుంది.

16న రాత్రి 8 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్లకు ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం జరుగనుంది.

18న రాత్రి 8.30 గంటలకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ జరుగనుంది.

12న రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**సకల సౌకర్యాలు :**

శ్రీశైలంలోని అన్ని ఖాళీ ప్రదేశాలు, ఉద్యాన వనాల్లో షామియానాలు, జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు.

గణేష్ సదన్ ఎదురుగా సెంట్రల్ కారు, బస్సు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. 27 ఎకరాల్లో 5,450 కార్లు నిలపడానికి ఏర్పాట్లు చేశారు.

ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ బస్సులు ఒకేసారి 3,140 నిలిపేందుకు 13.80 ఎకరాలను సిద్ధం చేశారు.

కైలాసద్వారం, హఠకేశ్వరం, దేవస్థానం టోల్‌గేటు, కృష్ణదేవరాయ గోపురం, శివదీక్షా శిబిరాలు, పాతాళగంగ స్నానఘట్టాలు, మల్లమ్మ కన్నీరు, టూరిస్ట్ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉచిత వైద్యశిబిరాలను వైద్యాఆరోగ్యశాఖ ఏర్పాటు చేసింది.

# పాలమూరు బరిలో అతివల హవా

### అభ్యర్థి నుంచి ఓటరు వరకు స్త్రీదే ఆధిపత్యం
### ఉమ్మడి పాలమూరు జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలే అధికం
### 1,574 మందిలో 742 మంది పురుషులు, 832 మంది మహిళలు
### 51మంది అభ్యర్థుల్లో 41మంది పోస్టు గ్రాడ్యుయేట్లు



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. మహిళలంతా ఇంటికే పరిమితం కాకుండా ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీపడుతున్నారు. తాజాగా రాజకీయాల్లోనూ తమ బలాన్ని నిరూపించుకునేందుకు ముందుకొస్తున్నారు. ఓటర్ల నుంచి అభ్యర్థుల వరకు, వార్డు సభ్యుని పదవి నుంచి మేయర్ పదవి వరకు దాదాపు అన్నిచోట్లా మహిళలే ఉంటున్నారు.

**పెరిగిన మహిళ ఆధిక్యం :** ఉమ్మడి జిల్లాలోని కార్పొరేషన్‌లో 18 మున్సిపాలిటీలు, 376 వార్డులకు 1,574 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో పురుషుల కంటే అధికంగా మహిళలే బరిలో ఉన్నారు. 742 మంది పోటీలో ఉంటే అందులో 832 మంది మహిళలే ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూసినా మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కింది.

**యువతులు, గృహిణిలు కూడా :** అగ్రవర్ణాల్లో 102 మంది పురుషులు పోటీపడితే 113 మంది మహిళలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీసీలు 939 మంది పోటీ చేస్తే అందులో 538 మంది మహిళలే ఉంటున్నారు. అంతే కాకుండా డాక్టరేట్లు కలిగిన నలుగురు మహిళలు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అలాగే ఎప్పుడూ ఇంట్లోనే ఉండే ఆడవారు కూడా ఈ విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. 595 మంది గృహిణిలు రాజకీయాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అలాగే 18 మంది యువతులు కూడా తమ చదువు కొనసాగిస్తూనే రాజకీయాలోకి అడుగుపెడుతున్నారు.

**బరిలో మహిళా గ్రాడ్యుయేట్లు :** పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో 51 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు. అందులో 41 మంది మహిళలు. బరిలో దిగిన గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లలోనూ మహిళలదే పైచేయిగా ఉంది. ఉమ్మడి మహబూబ్ నగర్‌లో 21 ఏళ్ల పిన్న వయస్కురాలైన అభ్యర్థి, 84 ఏళ్ల అతిపెద్ద వయసున్న అభ్యర్థి ఇద్దరూ మహిళలే. ఈ ఎన్నికల్లో బీసీలు 939 మంది పోటీ పడితే అందులో 538 మంది మహిళలే. అయితే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల్లో మాత్రం మహిళలతో పోల్చితే పురుషుల సంఖ్యే అధికంగా ఉంది.

**అభ్యర్థులే కాదు గెలిపించే వారు కూడా :** రాష్ట్రంలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది. కేవలం అభ్యర్థులే కాదు ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే ఓటర్లలోనూ ఉమ్మడి జిల్లాలో మహిళలదే పైచేయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఛైర్మన్ పదవులు మహిళలకే దక్కడంతో వారికి ఈసారి ప్రాధాన్యం పెరిగింది.

**ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు వీరే :** అలాగే కొంత మంది మహిళలు ఎటువంటి పోటీ లేకుండా ఏకగ్రావంగా ఎన్నికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి అనే అభ్యర్థి (17వవార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి(15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి(11), వై.కుసుమకుమారి(31), కట్టెబోయిన జ్యోతి(21), మెదక్‌లో గొడల మానస(32), వికారాబాద్‌లో అనంతరెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10)లు ఎన్నిక ఏకగ్రీవమైంది.

**ప్రచారాల్లో చురుగ్గా మహిళా అభ్యర్థులు :** బీఆర్ఎస్ తరఫున వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డ్), కాంగ్రెస్ పార్టీ నుంచి మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజలంతా వీరిపై నమ్మకంతో ఇంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే బరిలో నుంచున్న మహిళలు ప్రచారాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు.

# గర్భాశయ క్యాన్సర్‌కు మహిళలు బలి కావాల్సిందేనా?



భారతదేశంలో మహిళల ప్రాణాలను హరిస్తున్న వ్యాధుల్లో ఇది రెండో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు దీని బారిన పడుతున్నారు. అయితే ఈ వ్యాధిలో ఉన్న ఒకే ఒక్క ఊరట కలిగించే విషయం ఏంటంటే.. దీనిని మనం ముందే గుర్తించి 100 శాతం నివారించవచ్చు. దురదృష్టవశాత్తూ మన దేశంలో అవగాహన లేకపోవడం, పరీక్షలు చేయించుకోవడానికి మొహమాటపడటం వల్ల చాలా మంది మహిళలు చివరి దశలో ఆసుపత్రికి వస్తున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. అసలు ఈ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఎందుకు వస్తుంది? మన శరీరంలో జరిగే ఎలాంటి మార్పులు ప్రమాదానికి సంకేతాలు? గర్భాశయ ముఖద్వారం లేదా సెర్విక్స్ అనేది గర్భాశయానికి, యోనికి మధ్య ఉండే ఒక కండరాల ద్వారం. ఇది మన శరీరంలో ఒక మల్టీ టాస్కర్ లాగా పనిచేస్తుంది. బయటి ఇన్ఫెక్షన్లు గర్భాశయంలోకి వెళ్లకుండా రక్షణ కవచంలా అడ్డుకుంటుంది. పీరియడ్స్ సమయంలో రక్తం బయటకు వెళ్లేలా చూస్తుంది. అంతేకాకుండా, శిశువు జనన సమయంలో ఇది వ్యాకోచించి ప్రసవం సులభంగా జరిగేలా చేస్తుంది. ఇంతటి కీలకమైన సెర్విక్స్ ఆరోగ్యంగా ఉంటేనే మహిళల పునరుత్పత్తి వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది.

పొంచి ఉన్న ముప్పు..గర్భాశయానికి వచ్చే సమస్యలు కేవలం క్యాన్సర్ మాత్రమే కాదు, సాధారణ వాపు నుంచి రకరకాల ఇబ్బందులు కలగవచ్చు. క్యాన్సర్ రావడానికి ముందు కణాలలో జరిగే మార్పు గర్భాశయ డిస్ప్లాసియా. ఇది కంటికి కనిపించదు, కేవలం పరీక్షల ద్వారానే బయటపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణం హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (ఊఖఎ). ఈ వైరస్ చాలా కాలం పాటు శరీరంలో ఉంటే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది. గర్భాశయంలో పెరిగే చిన్న గడ్డలు. ఇవి అన్నీ క్యాన్సర్ కానప్పటికీ, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షించుకోవడం ఉత్తమం.

పాటించాల్సిన జాగ్రత్తలు.. పరిశుభ్రత: పీరియడ్స్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం. నాణ్యమైన శానిటరీ ప్యాడ్‌లు వాడాలి. వాటిని నిర్ణీత సమయానికి మారుస్తూ ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లను అరికట్టవచ్చు. స్క్రీనింగ్ పరీక్షలు: 25 ఏళ్లు దాటిన ప్రతి మహిళ క్రమం తప్పకుండా పాప్ స్మెర్, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. దీనివల్ల క్యాన్సర్ రాకముందే కణాల్లో మార్పులను గుర్తించవచ్చు.టీకా వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చు. 11 ఏళ్ల నుంచి 26 ఏళ్ల లోపు ఈ టీకా తీసుకోవడం చాలా శ్రేయస్కరం. జీవనశైలి మార్పులు: ధూమపానం వంటి అలవాట్లు మానుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని పక్కన పెట్టి, పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. లక్షణాలను గుర్తించడం: పొత్తికడుపు నొప్పి లేదా అసాధారణ రక్తస్రావాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. మీ శరీరంలో ఈ క్రింది మార్పులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలి. యోని నుండి విపరీతమైన స్రావం కావడం, దాని రంగు లేదా వాసనలో మార్పు రావడం ప్రధాన లక్షణాలు. పీరియడ్స్ మధ్యలో లేదా శృంగారం తర్వాత రక్తస్రావం కావడం, శృంగార సమయంలో విపరీతమైన నొప్పి రావడం ప్రమాద సంకేతాలు. పొత్తికడుపు లేదా నడుము భాగంలో మొండి నొప్పి వేధిస్తున్నా అది గర్భాశయ సమస్యే కావచ్చు. గర్భాశయ క్యాన్సర్ అనేది అకస్మాత్తుగా వచ్చేది కాదు. ఇది శరీరంలో కణాల మార్పు ద్వారా నెమ్మదిగా మొదలవుతుంది. మనకు సరైన అవగాహన ఉండి, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే దీని నుంచి 100 శాతం కోలుకోవచ్చు. మీ శరీరం ఇచ్చే చిన్న చిన్న సంకేతాలను కూడా విస్మరించకండి.

# భోజనం చేసే సమయంలో చెమట పడితే డయాబెటిస్ వస్తుందా?



కొంత మందికి భోజనం చేసేటప్పుడు చెమట పడుతుంది. ముఖ్యంగా నుదిటిపై చెమట ఎక్కువగా పడుతుంది. వేడి ఆహారం తినడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని అందరూ అనుకుంటారు. కానీ మీరు చల్లగా ఏదైనా తిన్నప్పుడు లేదా తాగిన ప్రతిసారీ ఇలా జరిగితే లేదా చలికాలంలో కూడా ఇలా చెమట పడుతుంటే అది సాధారణం కాదు. కొంతమంది తినేటప్పుడు చెమట పట్టడం మీరు గమనించి ఉంటారు. కొంతమందికి తక్కువ మొత్తంలో చెమట పడుతుంటే, మరికొందరికి ఏకదాటిగా చెమట పడుతుంది. ముఖ్యంగా నుదిటిపై చెమట ఎక్కువగా పడుతుంది. వేడి ఆహారం తినడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని అందరూ అనుకుంటారు. కానీ మీరు చల్లగా ఏదైనా తిన్నప్పుడు లేదా తాగిన ప్రతిసారీ ఇలా జరిగితే లేదా చలికాలంలో కూడా ఇలా చెమట పడుతుంటే అది సాధారణం కాదు. కాబట్టి దీనికి కారణం ఏమిటి? ఇది ఏదైనా వ్యాధికి సంకేతమా? ఢిల్లీ ఎయిమ్స్‌కు చెందిన డాక్టర్ హిమాన్షు భదాని మాట్లాడుతూ.. తినేటప్పుడు చెమట పట్టే సమస్యను వైద్యపరంగా గస్టేటరీ చెమట అని పిలుస్తారు. అధిక కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు శరీరం చెమట పట్టడం ప్రారంభిస్తుంది. ఇది సాధారణంగా వెచ్చని శరీరం ఉన్నవారిలో కనిపిస్తుంది. తినేటప్పుడు చెమట పట్టడం కొందరికి సాధారణం. కానీ మరికొందరికి ఇది వివిధ వ్యాధుల లక్షణం కావచ్చు. డాక్టర్ హిమాన్షు మాట్లాడుతూ భోజనం చేసేటప్పుడు చెమటలు పట్టడం మధుమేహం ప్రారంభ లక్షణం కావచ్చు. ఎవరికైనా డయాబెటిస్ ఉంటే అది నరాల దెబ్బతినడానికి కారణమవుతుంది. కాబట్టి ఇది భోజనం చేసేటప్పుడు చెమట పట్టడానికి దారితీస్తుంది. కానీ ఇది అన్ని సందర్భాల్లోనూ జరగదు. కొందరికి ఇది థైరాయిడ్ లేదా హార్మోన్ల మార్పుల వల్ల కూడా జరగవచ్చు. పెద్దల మాదిరిగానే పిల్లలు కూడా తినేటప్పుడు చెమట పట్టవచ్చు. పిల్లలు కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు, దానిని జీర్ణం చేసుకోవడానికి వారి శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది చెమట పట్టడానికి దారితీస్తుంది. అయితే సాధారణ ఆహారం తిన్నప్పుడు కూడా పిల్లలకు చెమటలు పడుతుంటే లేదా వేగంగా బరువు తగ్గుతుంటే, తినేటప్పుడు వారి హృదయ స్పందన రేటు పెరగకపోతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# రోజుకు ఎన్ని కప్పులు కాఫీ తాగుతున్నారు?



ఉదయం నిద్రలేచిన వెంటనే ఘుమఘుమలాడే కప్పు కాఫీ లేకుండా చాలా మందికి రోజు ప్రారంభం కాదు. కాఫీలోని కెఫిన్ తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ ఒక రోజులో ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎప్పుడు తాగాలి? అనే విషయాలు కూడా చాలా ముఖ్యం. కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. చాలా మందికి కాఫీ అంటే కేవలం పానీయం కాదు, అదొక సెంటిమెంట్. అందుకే ఉదయం నిద్రలేచిన వెంటనే ఘుమఘుమలాడే కప్పు కాఫీ లేకుండా వీరికి రోజు ప్రారంభం కాదు. కాఫీలోని కెఫిన్ తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ ఒక రోజులో ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎప్పుడు తాగాలి? అనే విషయాలు కూడా చాలా ముఖ్యం. కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. కాఫీలోని కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. మగతను దూరం చేస్తుంది. అలాగే కాఫీని మితంగా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపి, కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది. ఇది శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. పరిశోధన ప్రకారం బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు 2 కప్పుల కాఫీ తాగడం సురక్షితం. అయితే ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఒక కప్పు కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫిన్ ఉంటుంది. కాబట్టి ఆరోగ్యవంతమైన వ్యక్తులు ఒక రోజులో రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగవచ్చు. మీరు రోజుకు 4-5 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే, అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అధికంగా కాఫీ సేవిస్తే చేతులు, కాళ్ళు నిరంతరం వణుకుట లేదా చిరాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే కెఫిన్ రక్తపోటులో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దానితో పాటు, కాఫీ వల్ల కలిగే అతిపెద్ద సమస్య రాత్రి సమయానికి నిద్రపోలేకపోవడం. అలాగే కాఫీ కడుపు రుగ్మతలకు కూడా కారణమవుతుంది. ఎక్కువ కాఫీ పిత్తాన్ని పెంచుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాఫీ తాగడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కానీ సాయంత్రం 4 గంటల తర్వాత కాఫీ తాగకపోవడమే మంచిది. కాఫీలోని కెఫిన్ ప్రభావం శరీరంలో 12 గంటలకు పైగా ఉంటుంది. మీరు సాయంత్రం వేళల్లో కాఫీ తాగితే, అది రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వలన మరుసటి రోజు మొత్తం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

# ఆరోగ్యకరమైన రోజుకు బలమైన ఆరంభం ఇదే..!



సమతుల్య పోషకాలు ఉన్న బ్రేక్‌ఫాస్ట్ మాత్రమే నిజమైన ఆరోగ్యాన్ని ఇస్తుంది. మంచి బ్రేక్‌ఫాస్ట్‌లో ఉండాల్సిన ముఖ్యమైన పోషకాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒక ఆదర్శ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ నాలుగు తప్పనిసరిగా ఉండాలి. కార్బోహైడ్రేట్లు శక్తికోసం, ప్రోటీన్లు  కండరాల బలం, దీర్ఘకాల తృప్తికోసం ఫైబర్ జీర్ణక్రియ, షుగర్ నియంత్రణకోసం ఆరోగ్యకరమైన కొవ్వులు హార్మోన్ల సమతుల్యం కోసం తప్పనిసరి. ఉదయం తినే బ్రేక్‌ఫాస్ట్ మన శరీరానికి ఇంధనం లాంటిది. రాత్రంతా ఉపవాసంలో ఉన్న శరీరానికి కావాల్సిన శక్తిని అందించి, మెదడు పనితీరును చురుకుగా ఉంచడంలో బ్రేక్‌ఫాస్ట్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే “ఏది తిన్నా సరిపోతుందా?” అంటే కాదు. సమతుల్య పోషకాలు ఉన్న బ్రేక్‌ఫాస్ట్ మాత్రమే నిజమైన ఆరోగ్యాన్ని ఇస్తుంది. మంచి బ్రేక్‌ఫాస్ట్‌లో ఉండాల్సిన ముఖ్యమైన పోషకాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒక ఆదర్శ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ నాలుగు తప్పనిసరిగా ఉండాలి. కార్బోహైడ్రేట్లు శక్తి కోసం, ప్రోటీన్లు కండరాల బలం, దీర్ఘకాల తృప్తి కోసం ఫైబర్ జీర్ణక్రియ, షుగర్ నియంత్రణ కోసం ఆరోగ్యకరమైన కొవ్వులు హార్మోన్ల సమతుల్యం కోసం తప్పనిసరి. 1. ఇడ్లీ / దోసె + సాంబార్:ఫెర్మెంటెడ్ ఆహారం కావడంతో జీర్ణక్రియకు మంచిది సాంబార్‌లో కూరగాయలు, పప్పులు ఉండటం వల్ల ప్రోటీన్, ఫైబర్ లభిస్తాయి2. ఓట్స్ ఉప్మా / ఓట్స్ పోరిడ్జ్: ఫైబర్ అధికంగా ఉండి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. షుగర్ ఉన్నవారికి మంచి ఎంపిక.3. రాగి జావ / రాగి దోసె: కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం.4. గుడ్లు (ఉడికించినవి): హై క్వాలిటీ ప్రోటీన్. బరువు తగ్గాలనుకునేవారికి సరైన ఆహారం. 5. పండ్లు + నట్స్: పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. తేలికగా ఉండే బ్రేక్‌ఫాస్ట్ కావాలనుకునేవారికి మంచిది. బ్రేక్‌ఫాస్ట్‌లో ఉండకూడదనవి.. అధిక చక్కెర ఉన్న ఆహారాలు బేకరీ ఐటెమ్స్ (పఫ్‌లు, క్రీమ్ బన్స్) డీప్ ఫ్రైడ్ స్నాక్స్ కేవలం టీ లేదా కాఫీతో బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం ఇవి తాత్కాలికంగా శక్తినిచ్చినా, దీర్ఘకాలంలో అలసట, బరువు పెరుగుదలకు కారణమవుతాయి. ఉదయం లేచిన 1, 2 గంటల్లోపు బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం ఉత్తమం. ఇది మెటబాలిజాన్ని యాక్టివ్ చేసి రోజంతా శక్తిని నిలబెడుతుంది. పోషక నిపుణుల ప్రకారం.. బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం వల్ల షుగర్ లెవల్స్ అసమతుల్యం అవుతాయి, అలాగే ఎక్కువగా తినే అలవాటు పెరుగుతుంది. రోజు ఎలా ప్రారంభమవుతుందో, రోజు అంతా అలాగే సాగుతుంది. కాబట్టి మీ జీవనశైలి, వయసు, ఆరోగ్య స్థితికి తగ్గట్టు బ్రేక్‌ఫాస్ట్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. మంచి బ్రేక్ ఫాస్ట్ మంచి ఆరోగ్యానికి సంకేతమంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# పెరిగిన బంగారం, వెండి ధరలు

**హైదరాబాద్‌లో తులం బంగారం రూ.1,60,000**

**హైదరాబాద్‌లో రూ.2,70,000 పలుకుతున్న కిలో వెండి**

**కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో**

**బంగారం, వెండికి డిమాండ్**

**ఫ్యూచర్ మార్కెట్‌లోనూ పెరిగిన ధరలు**




బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,000, వెండి కిలో ధర రూ.2,70,000 వద్ద ఉన్నాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1,80,000 నుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు.దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది.

# ఆర్బీఐలో ఉద్యోగాలు.. పదో తరగతి పాసైతే చాలు

**అంతకుమించితే అనర్హతే..!**

**అటెండెంట్ ఉద్యోగాలకు ప్రకటన జారీ చేసిన ఆర్బీఐ**

**మొత్తం 572 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**ఆన్ లైన్ లో దరఖాస్తు.. ఫిబ్రవరి 24 గడువు**

పదో తరగతి పాసైన వారికి ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజాగా అటెండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన జారీ చేసింది. మొత్తం 572 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు పదో తరగతిని అర్హతగా నిర్ణయించింది. పదో తరగతి పాసైన వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కాగా, దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే.పదో తరగతి కనీస అర్హత కలిగిన ఉద్యోగాలకూ పీజీ, పీహెచ్ డీ చేసిన అభ్యర్థులు పోటీపడుతుంటారు. దీంతో పదోతరగతితో చదువు ఆపేసిన వారికి ఆ ఉద్యోగం దొరికే అవకాశాలు తగ్గిపోతాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్బీఐ తాజా నోటిఫికేషన్ లో కీలకమైన షరతు విధించింది. అటెండెంట్ ఉద్యోగానికి పదో తరగతి పాస్ అయిన అభ్యర్థులు సరిపోతారని వివరిస్తూ.. ఉన్నత విద్యావంతులను ఈ పోస్టులకు అనర్హులుగా ప్రకటించింది. ఉన్నత విద్యార్హతలు ఈ పోస్టులకు అనర్హతగా పరిగణిస్తామని వెల్లడించింది.

**వయస్సు:** 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలు




భాషా సామర్థ్యం: అభ్యర్థి దరఖాస్తు చేసుకునే రాష్ట్రం, రీజియన్ లకు చెందిన భాషలో స్పష్టంగా మాట్లాడగలగాలి. రాయడం, చదవడం వచ్చి ఉండాలి.

దరఖాస్తు రుసుము: ఆన్ లైన్ లో ఫిబ్రవరి 24 లోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు రుసుముగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులు రూ.50 (జీఎస్టీ అదనం) చెల్లించాలి. ఇతరులు రూ.450 (జీఎస్టీ అదనం) ఆన్ లైన్ లో చెల్లించాలి.

# అలర్ట్- 149 మిలియన్ల జీమెయిల్, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్ యూజర్ల పాస్‌వర్డ్స్ లీక్!

**సుమారు 149 మిలియన్ల (14.9 కోట్ల) సోషల్ మీడియా యూజర్ల లాగిన్ వివరాలు లీక్**



సోషల్ మీడియా యూజర్లకు షాకింగ్ న్యూస్. కోట్లాది మంది డేటా లీక్ అయిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 14.9 కోట్ల మంది అకౌంట్లకు సంబంధించిన యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' పేర్కొంది. ఈ మేరకు సంచలన నివేదికను విడుదల చేసింది. డేటా లీక్ అయిన వారిలో జీమెయిల్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్‌తో సహా పలు ఇంటర్నెట్ సంస్థలకు చెందిన యూజర్లు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ లీక్‌లో యూజర్‌నేమ్‌లు, పాస్‌వర్డ్‌లు వంటి అత్యంత సున్నితమైన కీలక సమాచారం ఉన్నట్లు సైబర్ భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' అనేది వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్. సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జెరెమియా ఫౌలర్ ఈ లీకేజీలను గుర్తించినట్లు 'ఎక్స్‌ప్రెస్ వీపీఎన్' నివేదిక తెలిపింది.

**ప్రభుత్వాల డొమైన్ల లాగిన్ వివరాలు కూడా**

ఈ లీకేజీలో భయంకరమైన విషయం ఒకటి ఉంది. ఈ డేటాబేస్‌కు ఎలాంటి పాస్‌వర్డ్ రక్షణ గానీ, ఎన్‌క్రిప్షన్ గానీ లేదు. ఇందులో కేవలం యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు మాత్రమే కాకుండా, అకౌంట్‌లోకి నేరుగా లాగిన్ అవ్వడానికి ఉపయోగపడే యూఆర్‌ఎల్ లింకులు కూడా ఉన్నట్లు ఫౌలర్ తెలిపారు. సాధారణ ప్రజల వివరాలే కాకుండా, వివిధ దేశాలకు చెందిన డొమైన్ల లాగిన్ వివరాలు కూడా లీక్ కావడం అత్యంత ఆందోళనకరమైన విషయమన్నారు. దీనివల్ల ప్రభుత్వ నెట్‌వర్క్‌లలోకి చొరబడటం, సైబర్ దాడులు చేయడం వంటి జాతీయ భద్రతకు సంబంధించిన ముప్పులు పొంచి ఉన్నాయని నివేదిక పేర్కొంది.

**లక్షల ఖాతాల వివరాలు లీక్**

జీమెయిల్‌కు సంబంధించి సుమారు 4.8 కోట్ల ఖాతాల యూజర్లు, యాహూకు సంబంధించి 40 లక్షల ఖాతాల వివరాలు, ఫేస్‌బుక్‌కు సంబంధించి 1.7 కోట్ల ఖాతాల క్రెడెన్షియల్స్, అవుట్‌లుక్‌కు సంబంధించి 15 లక్షల ఖాతాలు, ఇన్‌స్టాగ్రామ్‌కు సంబంధించి 65 లక్షల ఖాతాల వివరాలు లీకైనట్లు నివేదిక స్పష్టం చేసింది. ఇవేకాకుండా ఇతర అనేక ఆన్‌లైన్ సేవలకు సంబంధించిన వివరాలు కూడా ఈ డేటాలో ఉన్నట్లు తెలుస్తోంది.

**పొంచి ఉన్న ప్రమాదం**

ప్రభుత్వ నెట్‌వర్క్‌ల లాగిన్ వివరాలు లీకైన నేపథ్యంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అకౌంట్ హ్యాక్ చేయడం వల్ల రహస్య హ్యాకర్‌కు లభించకపోవచ్చు కానీ, ఒక ఉద్యోగి అకౌంట్ హ్యాకర్ల చేతికి వెళితే అతని ఉన్న క్రెడెన్షియల్స్‌ను వాడుకొని సంస్థగతమైన వివరాలను చోరీ చేసే అవకాశం ఉంటుంది. లీక్ అయిన వివరాలతో హ్యాకర్లు ప్రభుత్వ అధికారుల్లా ఇతర అధికారులకు మెయిల్స్ పంపవచ్చు. దీని ద్వారా ప్రభుత్వ నెట్‌వర్క్‌లనే హ్యాక్ చేసే ప్రమాదం ఉంది. ఇది జాతీయ భద్రత, ప్రజల రక్షణకు పెద్ద ముప్పు అని ఫౌలర్ హెచ్చరించారు. చాలా మంది వినియోగదారులకు తమ సమాచారం దొంగిలించబడిందనే విషయం కూడా తెలియదు. ఇంత భారీ స్థాయిలో పాస్‌వర్డ్‌లు లీక్ కావడం వల్ల వారి వ్యక్తిగత భద్రత ప్రమాదంలో పడిందని చెప్పాలి. పాస్‌వర్డ్స్ కాకుండా, నేరుగా అకౌంట్ ఓపెన్ చేసే యూఆర్‌ఎల్ లింకులు కూడా లీక్ కావడంతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉంది. సాఫ్ట్‌వేర్లను ఉపయోగించి అతి తక్కువ సమయంలో వేల అకౌంట్లలోకి హ్యాకర్లు చొరపడటానికి అవకాశం ఉంది. ఈ లీకేజీ వల్ల బ్యాంకింగ్, క్రిప్టో ఖాతాలూ ప్రమాదంలో పడినట్లు ఫౌలర్ తెలిపారు. బ్యాంకింగ్ లాగిన్‌లు, క్రెడిట్ కార్డ్ వివరాలు, ఫైనాన్షియల్ సర్వీసెస్ అకౌంట్లు, క్రిప్టో వాలెట్లు, ట్రేడింగ్ ఖాతాలు కూడా లీకేజీ జాబితాలో ఉన్నట్లు ఫౌలర్ వెల్లడించారు. "లీకైన వాటిలో యూజర్ల యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్‌లు ఉన్నాయి. ఆన్‌లైన్ సేవలతో పాటు దాదాపు అన్ని రకాల అకౌంట్లకు సంబంధించిన క్రెడెన్షియల్స్ లీక్ అయ్యాయి. ప్రభుత్వ డొమైన్లు కూడా లీక్ అయ్యాయి. తద్వారా ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ప్రతి అకౌంట్ ద్వారా కీలక వ్యవస్థల్లో హ్యాకర్ ప్రవేశించవచ్చు. లీక్ అయిన ప్రభుత్వ అధికారుల లాగిన్ వివరాలను ఉపయోగించి నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడులు చేసే అవకాశం ఉంది. డొమైన్ వివరాలు లీక్ అవ్వడం అనేది జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పాలి" అని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జెరెమియా ఫౌలర్ అన్నారు.

# మ్యానిప్యులేటెడ్ చిత్రాలతో సమాజానికి తీవ్ర నష్టం

**జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు**

**కృత్రిమ మేధతో క్రియేట్ చేసిన చిత్రాలపై జోహో ఫౌండర్ స్పందన**

**కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న ఐటీ నిబంధనలను సమర్థిస్తున్నట్లు వెల్లడి - ఏఐ లేబులింగ్ నిబంధనలు ఖచ్చితంగా అవసరమన్న టెక్ దిగ్గజం**




ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాయంతో సృష్టించిన కంటెంట్‌ను గుర్తించేలా లేబులింగ్ విధానాన్ని తీసుకురావాలన్న కేంద్రం నిర్ణయాన్ని ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం, జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు స్వాగతించారు. కేంద్రం నిర్ణయం సరైందని, నియంత్రణ నిబంధనలు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. మార్ఫింగ్ ఫొటోలు, నకిలీ సమాచారం సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల డీప్‌ఫేక్స్, ఏఐ సాయంతో సృష్టించిన మార్ఫింగ్ ఫొటోలతో ప్రముఖులు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన శ్రీధర్ వెంబు, వ్యక్తుల గోప్యతకు భంగం కలిగించే ఏ అంశమైనా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. మార్ఫింగ్ చిత్రాల వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి ఈ నిబంధనలు అవసరమన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి తాను పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. "మార్ఫింగ్ చేసిన చిత్రాల వల్ల ప్రజలకు చాలా నష్టం జరుగుతుంది. కాబట్టి మనకు ఈ నియంత్రణ కచ్చితంగా అవసరం. నేను దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను. వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే ఏ అంశాన్ని అయినా నియంత్రించాలి. మనం పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాం. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు వ్యవస్థ కూడా చాలా వేగంగా స్పందిస్తుంది.ఐటీ నిబంధనల్లో మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం త్వరలో కొత్త రూల్స్‌ను తీసుకురానుంది. ఇదే సమయంలో ఏఐ కంటెంట్‌ను తప్పనిసరిగా లేబుల్ చేయడం ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫార్ముల బాధ్యతను మరింత పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో వెంబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏఐ ద్వారా రూపొందించిన ఫొటోలు, వీడియోలపై కనీసం 10 శాతం మేర స్పష్టమైన లేబుల్ లేదా మార్కర్ ఉండాల్సి ఉంటుంది. ఆడియో క్లిప్‌ల విషయంలో మొదటి 10 శాతం వ్యవధిలో అది ఏఐ సృష్టించినదని తెలిపేలా ఉండాలి. చాట్ జీపీటీ, జెమినీ ఏఐ, గ్రోక్ వంటి ఏఐ సాధనాలను అందించే సంస్థలతో పాటు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కూడా ఈ కంటెంట్ విషయంలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ అంశాలను కొత్తగా రూపొందించిన కొత్త ఐటీ రూల్స్ డ్రాఫ్ట్‌లో కేంద్రం పొందుపరిచింది.

**ఏఐ లేబులింగ్ ఉద్దేశం ఇదే**

ఏఐతో తయారు చేసిన కంటెంట్ నిజమా? కాదా? అన్నది వినియోగదారులు సులభంగా గుర్తించేందుకు వీలుగా చేయడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ ఇటీవల వెల్లడించారు. ఈ నిబంధనలు రూపకల్పన ప్రస్తుతం తుది దశకు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిబంధనల ద్వారా డీప్‌ఫేక్‌లు, తప్పుడు సమాచారంతో వినియోగదారులకు కలిగే నష్టాన్ని నివారించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కేంద్రం తీసుకొస్తున్న ఈ కొత్త నిబంధనలు ప్రధానంగా రెండు సెగ్మెంట్ల బాధ్యతలను పెంచనుంది. అందులో ఒకటి ఏఐ టూల్స్ అందించే చాట్ జీపీటీ, గ్రోక్, జెమినీ వంటివి. రెండో సెగ్మెంట్‌లో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి.

**డీప్‌ఫేక్‌లతో ముప్పు**

డీప్‌ఫేక్ ఆడియోలు, వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయని ఐటీ మంత్రిత్వ శాఖ హెచ్చరిస్తోంది. డీప్‌ఫేక్‌లతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీయడం, ఎన్నికలను ప్రభావితం చేయడం, ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు కేంద్రం హెచ్చరించింది. సినీ ప్రముఖులు కూడా ఇటీవల డీప్‌ఫేక్‌లతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా టాలీవుడ్‌కు చెందిన మెగాస్టార్ చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి స్టార్స్ కూడా తమ ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేస్తున్నారని కోర్టులను కూడా ఆశ్రయించిన సందర్భాలు ఉన్నాయి.

**గ్రోక్ వివాదంపై చర్చ**

ఇటీవల ఎలాన్ మస్క్‌కు చెందిన గ్రోక్ ఏఐ చాట్‌బాట్ వివాదం తీవ్ర చర్చకు దారితీసింది. 'గ్రోక్' ఏఐ ద్వారా మహిళలు, మైనర్ల అసభ్యకర చిత్రాలను సృష్టించడంపై ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. భారత ఐటీ మంత్రిత్వ శాఖ దీనిపై తీవ్రంగా స్పందిస్తూ, అటువంటి అశ్లీల కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఎక్స్‌ను సంస్థను ఆదేశించింది. చివరికి ఎక్స్ దిగివచ్చి, దానిని నివారిస్తామని పేర్కొంది.

# జీ20 దేశాల్లో భారత్ టాప్ 27లో 6.4% జీడీపీ వృద్ధి

**2026-27లో భారత్ జీడీపీ వృద్ధి 6.4%గా మూడీస్ అంచనా**

**జీ20 దేశాల్లోనే అత్యధిక వృద్ధి రేటు భారత్‌కే- బలమైన వినియోగం, పెట్టుబడులు, పన్ను సంస్కరణలే ప్రధాన బలం**




భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా కొనసాగనుందని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ వెల్లడించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా నమోదవుతుందని, జీ20 దేశాలన్నింటిలో ఇదే అత్యధిక వృద్ధి రేటుగా ఉంటుందని సంస్థ అంచనా వేసింది. స్థిరమైన దేశీయ డిమాండ్, విధానపరమైన సంస్కరణలు, బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ ఈ వృద్ధికి ప్రధాన బలం అవుతాయని పేర్కొంది.

**బ్యాంకింగ్ రంగంలో రుణాల డిమాండ్ కూడా!**

మూడీస్ విడుదల చేసిన బ్యాంకింగ్ సిస్టమ్ అవుట్‌లుక్ నివేదిక ప్రకారం, ఉత్పత్తి రంగం, వినియోగం, పెట్టుబడుల పెరుగుదల వల్ల ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాది ఏర్పడుతోంది. దీని ఫలితంగా ఆర్థిక స్థిరత్వం పెరగడంతో పాటు బ్యాంకింగ్ రంగంలో రుణాల డిమాండ్ కూడా బలోపేతం కానుందని అంచనా. ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్మాణాత్మక సంస్కరణలు వృద్ధికి తోడ్పడుతున్నాయని మూడీస్ విశ్లేషించింది.

**దేశీయ వినియోగం మరింత వేగం**

ముఖ్యంగా వస్తు సేవల పన్ను సరళీకరణ, వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితుల పెంపు వంటి చర్యలు వినియోగదారుల చేతిలో డిస్పోజబుల్ ఆదాయాన్ని పెంచి ఖర్చులను ప్రోత్సహిస్తాయని పేర్కొంది. దీని వల్ల దేశీయ వినియోగం మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని తెలిపింది. దేశీయ డిమాండ్‌తో పాటు పెట్టుబడుల పెరుగుదల కూడా వ్యాపార విశ్వాసాన్ని పెంచుతోందని నివేదిక చెబుతోంది.

**గత అంచనాల కంటే మెరుగ్గా**

స్థిరమైన ద్రవ్య విధానం, నియంత్రిత ద్రవ్యోల్బణం కారణంగా ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా ఉండే అవకాశముందని పేర్కొంది. అవసరమైతే మాత్రమే ఆర్‌బీఐ మరింత సడలింపులు ఇవ్వవచ్చని అంచనా వేసింది. రిజర్వ్ బ్యాంక్ తాజా ద్రవ్య విధాన సమీక్షలో 202627 తొలి త్రైమాసికానికి 6.9 శాతం, రెండో త్రైమాసికానికి 7 శాతం వృద్ధి అంచనాలు ప్రకటించింది. ఇది గత అంచనాల కంటే మెరుగ్గా ఉండటం గమనార్హం. వినియోగం, పెట్టుబడుల్లో కొనసాగుతున్న ఊపుతో ఆర్థిక కార్యకలాపాలు నిలకడగా సాగుతాయని ఆర్‌బీఐ పేర్కొంది.

**రికవరీలు తగ్గవచ్చంటూ!**

బ్యాంకింగ్ రంగంపై మూడీస్ విశ్వాసం వ్యక్తం చేసింది. రుణాల నాణ్యత స్థిరంగా ఉండనుందని, కార్పొరేట్ రంగ బ్యాలెన్స్ షీట్లు బలంగా ఉన్నాయని తెలిపింది. పెద్ద కంపెనీలు లాభదాయకతను మెరుగుపరుచుకోవడంతో కార్పొరేట్ రుణాల్లో డిఫాల్ట్ ప్రమాదం తక్కువగా ఉంటుందని అంచనా వేసింది. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న పెద్ద రుణాలను బ్యాంకులు పరిష్కరించడంతో రికవరీలు తగ్గవచ్చని పేర్కొంది.మొత్తం వ్యవస్థలో రుణాల వృద్ధి ఆర్థిక కార్యకలాపాలకు అనుగుణంగా కొనసాగుతుందని, 202627లో 1113 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. డిపాజిట్ వృద్ధి కూడా రుణాల డిమాండ్‌కు సమానంగా ఉండటంతో లిక్విడిటీ సమస్యలు పెద్దగా ఉండవని చెప్పింది. అంతేకాకుండా బ్యాంకులు తమ అంతర్గత లాభాల ద్వారా మూలధన నిల్వలను బలోపేతం చేసుకునే స్థితిలో ఉన్నాయని విశ్లేషించింది.

**కొంత ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం**

అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని మూడీస్ హెచ్చరించింది. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీఎస్‌ఎంఈ) కొంత ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంది. ఎగుమతులపై ఆధారపడిన సంస్థలకు గ్లోబల్ డిమాండ్ మార్పులు ప్రభావం చూపవచ్చని తెలిపింది. అయినప్పటికీ భారత్– అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం కారణంగా ఈ రంగానికి క్రమంగా ఊరట లభించవచ్చని అంచనా వేసింది.రిటైల్ రుణాల్లో కూడా స్థిరత్వం ఉంటుందని, ముఖ్యంగా ప్రైమ్ కస్టమర్ల వద్ద రిస్క్ తక్కువగా ఉంటుందని తెలిపింది. అయితే రుణాల మంజూరులో బ్యాంకుల ప్రమాణాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంది. మరోవైపు తక్కువ ఖర్చుతో డిపాజిట్ల కోసం బ్యాంకుల మధ్య పోటీ పెరగడం వల్ల కొంత ఒత్తిడి తలెత్తవచ్చని చెప్పింది. బలమైనఆర్థిక పరిస్థితులు, విధానపరమైన సంస్కరణలు, స్థిరమైన బ్యాంకింగ్ వ్యవస్థల కారణంగా భారత్ ప్రపంచ ఆర్థిక వేదికపై మరింత బలంగా నిలుస్తుందని మూడీస్ స్పష్టం చేసింది.

# కొత్త రూల్ తీసుకొచ్చిన ట్రాయ్

**ఇలా ఈజీగా "స్కామ్ కాల్స్" గుర్తించండి!**

**సైబర్ నేరాలను తగ్గించడానికి ట్రాయ్ కీలక నిర్ణయం**

**ఈ నంబర్ గుర్తుంటే స్కామ్ కాల్స్ సింపుల్‌గా కనిపెట్టేయొచ్చు!**




నేటి డిజిటల్ యుగంలో ప్రజలను సైబర్ నేరాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు కొత్త పంథాను ఎంచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం బ్యాంకింగ్ సేవలను ఆసరాగా తీసుకుని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మనందరికీ బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నాం లోన్ కావాలా?, క్రెడిట్ కార్డ్ ఇస్తామంటూ కాల్స్ వస్తుంటాయి. అంతేకాదు, మీకు లక్కీ డిప్‌లో భారీ మొత్తంలో బోనస్ అలాట్ అయ్యిందని, కేవైసీ అప్డేట్ చేయాలని చెబుతుంటారు. అలాగే, కేవైసీ అప్డేట్ కోసం మీరు బ్యాంక్‌కు కూడా రావాల్సిన పని లేదు. జస్ట్ మీ ఫోన్‌కు వచ్చే చిన్న ఓటీపీ చెప్తే చాలు అని నమ్మబలుకుతుంటారు. ఈ క్రమంలోనే చాలా మంది నిజంగా బ్యాంకు వాళ్లే చేశారేమోనని నమ్మి ఓటీపీ చెప్పేస్తుంటారు. తర్వాత కాసేపటికే అకౌంట్ నుంచి మనీ కట్ అయినట్లు ఫోన్‌కు మెస్సేజ్ వస్తుంది. దాంతో మోసపోయామని లబోదిబోమంటూ ఏడ్చేస్తుంటారు. అయితే, ఇకపై ఇలాంటి మోసాలు, ఫేక్ కాల్స్‌కి చెక్ పెట్టేందుకు టెలికాం రెగ్యులేటరీ సంస్థ "ట్రాయ్" ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాయ్ కొత్తగా తీసుకొచ్చిన ఈ రూల్స్ గురించి తెలిసి ఉంటే చాలు. సింపుల్‌గా స్కామ్ కాల్స్‌ను గుర్తించి సైబర్ నేరాల నుంచి తప్పించుకోవచ్చంటున్నారు నిపుణులు. మరి, ఆ రూల్స్ ఏంటి? స్కామ్ కాల్స్‌ను ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామంటూ ఖాతాదారులను మోసగిస్తూ ఓటీపీ/నెట్ బ్యాంకింగ్ వివరాలు తీసుకుని, అకౌంట్స్‌లో ఉన్న అమౌంట్ దోచేస్తున్న వారికి చెక్ పెట్టేందుకు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. జనవరి 1,2026 నుంచి అమలులోకి వచ్చిన ఈ రూల్స్ ప్రకారం బ్యాంకులన్నీ తమ వినియోగదారులకు చేసే ఫోన్‌కాల్స్ "1600 సిరీస్" నంబరు నుంచే రావాలని నిర్ణయించింది. అదేవిధంగా, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లు, మ్యూచువల్ ఫండ్లు కూడా '1600' నంబర్ సిరీస్‌నే వినియోగించడానికి దశలవారీ గడువులను నిర్దేశించింది ట్రాయ్.

ప్రస్తుతం పెరుగుతున్న ఆర్థిక నేరాలను తగ్గించాలనే లక్ష్యంతో 1600 సిరీస్ తీసుకొచ్చింది ట్రాయ్. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులను సంప్రదించేందుకు ఈ 1600 సిరీస్ నుంచి ఫోన్ చేయడం ద్వారా వినియోగదారుల్లో ఆర్థిక సేవలకు సంబంధించిన కాల్స్‌పై ఒక అవగాహన ఏర్పడుతుంది. అందులో భాగంగానే 1600 సిరీస్ నంబర్లను బ్యాంకింగ్, బీమా, ఫైనాన్షియల్ రంగాలకు కేటాయించింది టెలికాం విభాగం డాట్. తద్వారా కస్టమర్లు ఆర్థిక మోసాల బారినపడే అవకాశాలు తగ్గుతాయని తెలిపింది ట్రాయ్.

**స్కామ్ కాల్స్ ఈజీగా కనిపెట్టేయండిలా!**

ట్రాయ్ తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం ఇకపై బ్యాంక్స్, ఇన్సూరెన్స్‌లకు సంబంధించిన సర్వీస్ కాల్స్ "1600" సిరీస్ నెంబర్ నుంచి స్టార్ట్ అవుతాయి. అంటే, "+91-1600"తో మొదలయ్యే నెంబర్ నుంచి మీకు కాల్ వస్తే అది నిజమైన, చట్టబద్ధమైన కాల్ అని నిర్ధారించుకోవాలని చెబుతోంది ట్రాయ్. సో మీరు ఈ చిన్న విషయం తెలుసుకుని ఉన్నారంటే ఏది నమ్మదగినది, ఏది మోసపూరిత ఫోన్ కాలో ఈజీగా కనిపెట్టేయొచ్చంటున్నారు నిపుణులు. స్కామ్ కాల్స్ ద్వారా జరిగే సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చంటున్నారు.ఆర్థిక రంగంలోని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, అన్ని మ్యూచువల్ ఫండ్లు, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు మాత్రమే కాకుండా బీమా రంగంలోని సంస్థలూ ఈ సిరీస్‌ను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది ట్రాయ్. అందులో భాగంగానే గడువును నిర్ణయించేందుకు ఐఆర్‌డీఏఐతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆ అంశంపై టెలికాం రెగ్యులేటరీ సంస్థ ట్రాయ్ ప్రకటన విడుదల చేయనుంది.



## బరిలోకి దిగుతున్న 'సంక్రాంతి సోగ్గాళ్లు'

'సోగ్గాడే చిన్ని నాయనా' సీక్వెల్‌ను అధికారికంగా అన్నపూర్ణ స్టూడియో ప్రకటించింది. అయితే, పూర్తి క్లారిటీ కాకుండా ఒక పంచ్ డైలాగ్‌తో పోస్ట్ చేశారు. 2016 సంక్రాంతి కానుకగా విడుదలైన 'సోగ్గాడే చిన్ని నాయనా' భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత 2022 సంక్రాంతికి సీక్వెల్‌గా బంగార్రాజు వచ్చాడు. అయితే, 2027 సంక్రాంతికి మరో సీక్వెల్ రానుందని తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ వెల్లడించింది. వాసివాడి తస్సాదియ్యా అంటూ.. 2027 జనవరి 15న సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్‌గా ఉంటాది కదా అని డేట్ మార్క్ చేసుకోమని పోస్ట్ చేశారు. దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కురసాల 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే అందరి దృష్టినీ ఆకర్షించి హిట్ కొట్టడమే కాకుండా బంగార్రాజు సీక్వెల్‌తో మెప్పించాడు. దీంతో ఇదే ఫ్రాంఛైజీలో మరో సినిమా రానుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ చేసిన పోస్ట్‌తో ఒక క్లారిటీ ఇచ్చేసింది. కల్యాణ్‌కృష్ణ, నాగార్జున కలిసి పార్ట్-3 ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. త్వరలో మరిన్ని విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. రాబోయే సంక్రాంతికి సీనియర్ హీరోలు అందరూ పోటీలో ఉన్నారు. చిరంజీవి- బాబీ సినిమాతో పాటు బాలకృష్ణ- గోపీచంద్ మలినేని, వెంకటేశ్- అనిల్ రావిపూడి సినిమాలు రేసులో ఉన్న విషయం తెలిసిందే.

## స్టన్నింగ్ యాక్టింగ్‌తో సినిమాకే హైలెట్‌గా అర్జున్ మహి



ఇష్టంగా సినిమాతో హీరోగా డెబ్యూ ఇచ్చాడు అర్జున్ మహి. ఆ తర్వాత ఎంజాయ్, నువ్వు నేను ఒసేయ్ ఒరేయ్ సినిమాలు చేశాడు. తాజాగా బరాబర్ ప్రేమిస్తా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చి తన యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు అర్జున్ మహి. చంద్రహాస్ హీరోగా వచ్చిన బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో హీరోయిన్ సోదరుడి పాత్రలో నటించాడు. చంద్రహాస్, అర్జున్ మహి మధ్య వచ్చే సన్నివేశాలు.. ప్రత్యేకించి యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అర్జున్ మహి యాక్టింగ్‌కు ఓ వైపు ప్రేక్షకులు, మరోవైపు క్రిటిక్స్ నుంచి ప్రశంసలు అందుతున్నాయి. అర్జున్ మహి తన పాత్ర కోసం 15 కిలోలు కూడా పెరిగాడంటే ఎంత పట్టుదలగా పనిచేశాడో అర్థం చేసుకోవచ్చు. డెడికేటెడ్ యాక్టర్‌గా తనను తాను నిరూపించుకునే పనిలో ఉన్న అర్జున్ మహి ప్రస్తుతం లీడ్ యాక్టర్‌గా రెండు సినిమాలు ఓకే చేయగా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నాయి. మొత్తానికి ఓ వైపు హీరోగా చేస్తూనే.. మరోవైపు పవర్ ఫుల్ కథలు దొరికితే చేసేందుకు రెడీ అంటూ చెప్పకనే చెబుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు.

## భయపెడుతోన్న అమరావతికి ఆహ్వానం ట్రైలర్



ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రీత, శివ కంఠనేని ప్రధాన పాత్రలో వస్తోన్న హారర్ థ్రిల్లర్ మూవీ అమరావతికి ఆహ్వానం. ఈ సినిమాకు జీవీకే దర్శకత్వం వహించారు. ఈ మూవీని కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఫిబ్రవరి 13న థియేటర్లలో సందడి చేయనుంది. అమరావతికి ఆహ్వానం ట్రైలర్ చూస్తుంటే హారర్ థ్రిల్లర్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఏంట్రా ఈ ఊరు మనుషులే కనపడట్లేదు అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఈ గ్రామంలో జరిగే మిస్టరీ నేపథ్యంలో ఈ సినిమా ఉండనుందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ట్రైలర్‌లో సీన్స్ ఆడియన్స్‌ను భయపెట్టేస్తున్నాయి. దెయ్యాల కాన్సెప్ట్‌తోనే ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు.



## అతన్ని పడేయాలని ట్రై చేశాను.. కానీ..,: కంగనా రనౌత్

ధురంధర్ సినిమా ఓటీటీలోకి రావడంతో మరోసారి ట్రెండ్ అవుతోంది. అందులో నటించిన అక్షయ్ ఖన్నా మళ్లీ వైరల్ అవుతున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్ ఖన్నాపై బాలీవుడ్ నటి కంగనా రనౌత్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఓ వీడియో క్లిప్ అందర్నీ ఎట్రాక్ట్ చేస్తోంది. హీరోయిన్‌గా బాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగిన కంగనా.. బీజేపీలో చేరి హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ఎంపీగా గెలిచిన విషయం తెలిసిందే. 'ధురంధర్' సినిమా చూసిన వారందరూ సోషల్‌మీడియాలో అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలో కంగనా రనౌత్ పాత ఇంటర్వ్యూ క్లిప్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఈ క్లిప్ 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమానికి సంబంధించింది కావడం విశేషం. 2010లో విడుదలైన నో ప్రాబ్లమ్ మూవీ ప్రమోషన్ సమయంలో ఈ కార్యక్రమం జరిగింది. అందులో అనిల్ కపూర్, సంజయ్ దత్‌లతో పాటు అక్షయ్, కంగనా కూడా కలిసి నటించారు. ఈ వీడియోలో కరణ్ జోహార్ మాట్లాడుతూ ఎవరితోనైనా సరసాలాడటానికి ప్రయత్నించారా అని కంగనాను అడగడంతో ఆమె ఏమాత్రం సంకోచించకుండా.., "అవును అంటూ అక్షయ్ ఖన్నా(ూఎంష్ఘువ ఖష్ఘుఅఖు) పేరును చెప్పారు. 'నేను మొదట అక్షయ్‌తో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. ఆ తర్వాత అతడ్ని నిజంగానే పడేయాలని ట్రై చేశాను. కానీ అతడు ఎప్పుడూ నాతో మాట్లాడలేదు. నాతోనే కాదు, అతడు ఎవరితోనూ పెద్దగా మాట్లాడడు.' స్వయంగా కంగనా రనౌత్ ఆ షోలో అక్షయ్ ఖన్నా గురించి చెప్పిన ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధురంధర్ సినిమాలో అక్షయ్ ఖన్నా పోషించిన రెహ్మాన్ డెకాయిత్ పాత్ర సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో రణ్‌బీర్ సింగ్‌కు ఎంత పేరొచ్చిందో, అక్షయ్ ఖన్నాకు కూడా అంతే పేరొచ్చింది. ఈ సినిమా పార్ట్-2 మార్చి 19న రిలీజ్ అవుతోంది.

## నాగ్...పంపిణీ రంగంలో తొలిస్టార్...ఆ హీరోలే స్ఫూర్తిగా...



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున మరో రంగంలోనూ సత్తా చాటనున్నారు. అగ్రస్థాయి నటుడుగా, చిన్నితెర పై టాప్ హోస్ట్‌గా, నిర్మాత, స్టూడియో అధినేత... వంటి బహుముఖ పాత్రలతో రాణిస్తున్న నాగ్... ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సినిమా పంపిణీదారుగా కూడా కొత్త పాత్ర పోషించనున్నారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆయన సినీ పంపిణీ రంగంలోకి లాంఛనంగా అడుగుపెట్టారు, రాబోయే సంవత్సరాల్లో తన పంపిణీ సామ్రాజ్యాన్ని గణనీయంగా విస్తరించాలని యోచిస్తున్నారు.

**బాలీవుడ్ బాటలో...**

ప్రస్తుతం తెలుగు హీరోలలో ఎవరూ పంపిణీ రంగంలో లేని పరిస్థితుల్లో.. ఈ రంగంలోకి దిగిన తొలి తెలుగు హీరోగా నాగార్జున నిలవనున్నారు. బాలీవుడ్ లో చూస్తే రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ పేరిట షారూఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అజయ్ దేవగణ్, అక్షయ్ కుమార్, దక్షిణాది హీరోల్లో రాజ్ కమల్ ఫిలింమ్స్ ఇంటర్నేషనల్ పేరిట కమల్ హాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్...వంటివారు పంపిణీ రంగంలో ఉన్నారు. ఈ హీరోలు ముఖ్యంగా బాలీవుడ్ హీరోల స్ఫూర్తితోనే నాగార్జున ఈ నిర్ణయం తీసుకున్నారని అనుకోవచ్చు. తెరపై పాత్రల ఎంపిక విషయంలో మాత్రమే కాదు వాణిజ్య ప్రణాళికల విషయంలోనూ ఎప్పుడూ మిగిలిన వారికంటే ఓ అడుగు ముందే నాగ్ ఉంటారనేది గతంలో ఎన్నోమార్లు రుజువైన విషయం.

**తెలుగు రాష్ట్రాల్లో కార్యాలయాలు...**

అన్నపూర్ణ స్టూడియోస్ ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక పంపిణీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది ఇప్పుడు విశాఖపట్నంలో కూడా కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది, ఇది రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున విస్తరణకు సంకేతంగా చెప్పుకోవచ్చు. దాదాపు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న నిర్మాణ సంస్థ నాగార్జున స్వంతం. ఇప్పుడు ఆయన మరిన్ని సినిమాలను నిర్మించాలని మరోవైపు తన పంపిణీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని యోచిస్తున్నారని తెలుస్తోంది..ఆర్థికపుష్టి ఉన్న అగ్రహీరోల్లో ఒకరైన నాగార్జున డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెట్టడం ప్రస్తుత అగ్రగామి పంపిణీదారులకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.